

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 108 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 19, మార్చి 2026 | పేజీలు 10 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## అనాదికాలంగా..
# అగ్రవర్ణాలదే ఆధిపత్యం



- 1950లో మొదలైన ఆదిపత్యం అలాగే కొనసాగుతుంది

- వ్యాపారాల్లో ఎదగనివ్వరు రాజకీయాల్లో రానివ్వరు
- అన్ని ప్రాంతాలపై అగ్రవర్ణాల ఆధిపత్యం ఇప్పుడేమి కొత్త కాదు
- అగ్రవర్ణాలు పేదోల్లు అంటూ రాయితీలు పొందుకుంటున్నారు
- అగ్రవర్ణాల కాడ పనిచేసేవాళ్లంతా బహుజనులే
- అగ్రవర్ణాల ఆస్తులు ఆకాశమంత పెరుగుతున్నాయి
- చట్టాలు న్యాయస్థానాలు అగ్రవర్ణాలకు చుట్టాలు లాగా మారిపోతున్నాయి
- అగ్రవర్ణాల్లో ఒక్కడు కింద పడితే పదిమంది సాయపడతారు
- బహుజనుల్లో ఒక్కడు ఎదిగితే పదిమంది తొక్కేస్తారు
- తెలంగాణ ప్రాంతమంతా ఇతర రాష్ట్రాల అగ్రవర్ణాలతో నిండిపోతుంది : డాక్టర్ బరిగెల శివ











డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కడు పేదలకు ఎక్కువ గుమస్తలకు తక్కువ అన్నట్లుగా దేశంలో బహుజనుల జీవన విధానం దినదినానికి దిగజారిపోతుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.దిక్కుమాలిన రాజకీయాలు భారతదేశ నాశనాన్ని అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటుంటే బహుజనులు అన్ని విధాల వెనుకబడిపోతూ అగ్రవర్ణాల చేతుల్లో నలిగిపోతున్నారని బాధపడ్డారు.రాజకీయ పారిశ్రామిక సినిమా మీడియా అన్ని రంగాల్లో అగ్రవర్ణాలదే నేటికీ ఆధిపత్యం నడుస్తుండగా బహుజనలంతా వెనుకబడిపోతూ అగ్రవర్ణాల చేతుల్లో కీలుబొమ్మగా మారిపోతున్నారని బాధపడ్డారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవడంలో వెనుకబడిపోతుండడం వల్లనే బహుజనల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోతున్నాయని తెలిపారు.పట్టడంత మంది లేని అగ్రవర్ణాలు దేశంలోని అన్ని శాసనాలను దేశంలోని అన్ని చట్టాలను దేశంలోని అన్ని న్యాయస్థానాలను శాసిస్తుంటే బహుజన వర్గాలు వాళ్ళ ఆధిపత్యాన్ని చూస్తూ చేతులు ముడుచుకొని జీవిస్తున్నారని ఎంతో వేదన పడ్డారు.పురాతన కాలంలో బహుజనలంటేనే అగ్రవర్ణాలకు గిట్టేది కాదని కనీసం బహుజనులను ముట్టుకోవాలంటేనే, త్రాగడానికి మంచినీళ్లు ఇవ్వాలంటేనే ఎంతో చీదరించుకునే వారిని గుర్తు చేశారు ఎప్పుడైతే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని స్థాపించారో రాజ్యాంగ ఫలాలను అంది పట్టుకున్న బహుజనులు కొంచెం కొంచెం ఎదుగుతున్నారని తెలిపారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికిని బహుజనుల బతుకులు మాత్రం ఏ కోణంలో చూసిన అభివృద్ధి చెందకపోవడం కేవలం బహుజనులపై అగ్రవర్ణాల రాజ్యాధికారం అగ్రవర్ణాల ఆధిపత్యం అలాగే కొనసాగుతుందని గుర్తు చేశారు.ఒకవైపు తెలుగు రాష్ట్రాలలో ఇతర రాష్ట్రాల అగ్రవర్ణాలు పాతుకుపోయి వ్యాపార రంగాల్లో సినిమా రంగాల్లో పారిశ్రామిక రంగాల్లో మీడియా రంగాల్లో తెలుగు రాష్ట్రాలను - మిగతా 9లో..

## శ్రీవిద్య చావుకు కారకులెవరు

- శాంతియుతంగా ముగిసిన శ్రీవిద్య అంతక్రియలు
- గొడవప్పుడు సకాలంలో అధికారుల స్పందన ఎందుకు కరువైంది
- దొంగతనం అనే నిందా ఎలా మోపారు ఎవరు మోపారు
- మహిళా డైరెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించాక సమస్యను సద్దుమనగకుండా చేసింది ఎవరు
- ప్రత్యక్షపు దాడి పరోక్షపు పురికొల్పులపై విచారణ జరుపరెందుకు
- శ్రీవిద్యపై జరిగిన భౌతిక దాడిని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు
- బంగారు తల్లి శ్రీవిద్యను రాజకీయాలకు వాడుకుంటుంది ఎవరు
- శ్రీవిద్య మరణవాంగ్మూలం కమిటీ పరిగణలోకి తీసుకుంటుందా.?



2

## కూకట్‌పల్లిలో కోటి రూపాయల దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు



9

## లోన్ కట్టలేదని వేధిస్తే బ్యాంకులకు శిక్ష తప్పదు సుప్రీంకోర్టు వార్నింగ్

2

## యూట్యూబర్ వైష్ణవి హత్య కేసు.. భర్త అరెస్టు



2

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**మొయినాబాద్ :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# లోన్ కట్టలేదని వేధిస్తే బ్యాంకులకు శిక్ష తప్పదు సుప్రీంకోర్టు వార్నింగ్




**(న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్)**

చాలా మంది బ్యాంకుల్లో టలేదాఊ ఫైనాన్స్ యాప్ లలో లోన్ తీసుకున్నప్పుడు, వాయిదాలు (ఈ ఎం ఐ. ఎస్ ) కట్టడం ఆలస్యమైతే రికవరీ ఏజెంట్లు ఇంటికి వచ్చి గొడవ చేయడం, ఫోన్లలో బూతులు తిట్టడం టలేదాఊ బంధువులకు ఫోన్ చేసి పరువు తీయడం వంటివి చేస్తుంటారు. తాజా తీర్పు: అప్పు కట్టలేదని ఎవరినీ మానసికంగా వేధించకూడదు. రికవరీ ఏజెంట్లు గూండాల్లా ప్రవర్తిస్తే ఆ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసే అధికారం (ర్ బి ఐ )కి ఉందని కోర్టు హెచ్చరించింది. మీ హక్కు: రికవరీ ఏజెంట్ ఉదయం 8 గంటల ముందు, రాత్రి 7 గంటల తర్వాత ఫోన్ చేయకూడదు. మీ అనుమతి లేకుండా ఇంటికి రాకూడదు. ఏం చేయాలి?: ఎవరైనా వేధిస్తే భయపడకుండా వారి మాటలను రికార్డ్ చేసి పోలీసులకు టలేదాఊ నేరుగా ( ర్ బి ఐ ) వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు. జూనియర్ అడ్వకేట్స్ కోసం: ఈ తీర్పు రైట్ టూ గోప్యత ( ఆర్టికల్ 21) మరియు ర్ బి ఐ ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్ ఆధారంగా ఇవ్వబడింది. లీగల్ పాయింట్: బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియను అవుట్ సోర్స్ చేసినంత మాత్రాన, ఏజెంట్లు చేసే అక్రమాలకు బ్యాంకులు బాధ్యత వహించనక్కర్లేదని అనడం కుదరదు ( వివిధ బాధ్యత) బి న్ ఎస్ సెక్షన్లు: ఏజెంట్లు బూతులు తిడితే బి న్ ఎస్ సెక్షన్ 296 ( అసభ్యకరమైన చర్యలు ), బెదిరిస్తే సెక్షన్ 351 ( క్రిమినల్ బెదిరింపు ) కింద కేసులు నమోదు చేయవచ్చు. కోర్టు వ్యాఖ్య: "అప్పు తీసుకోవడం నేరం కాదు, అది ఒక ఒప్పందం మాత్రమే. రికవరీ అనేది చట్టబద్ధమైన పద్ధతిలో జరగాలి తప్ప భయపెట్టి కాదు."

**ముఖ్యమైన జడ్జిమెంట్:**

(ల్యాండ్మార్క్ జడజిమెంట్ – ఫిబ్రవరి 3వ తారీకు, 2026), ?కేసు పేరు: శాంతి ప్రసాద్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒ అన్ ఆర్, కేసు నెంబర్: సివిల్ అప్పీల్ చీశీ. 1045/2026, తేదీ: 3 ఫిబ్రవరి, 2026, కోర్టు: గౌరవ సుప్రీంకోర్టు (బెంచ్ ఆఫ్ జస్టిస్ విక్రమ్ నాథ్ అండ్ జస్టిస్ కె .వి .విశ్వనాథన్), ?తీర్పు సారాంశం: రికవరీ ఏజెంట్లు బాధితుడి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే, అది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుంది. బ్యాంకులు తమ ఏజెంట్లకు క్రమశిక్షణ నేర్పాలి. లేని పక్షంలో భారీ జరిమానాలు విధిస్తాం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వేధింపులకు గురైన పిటిషనర్ కు 5,00,000 లక్షల పరిహారం చెల్లించాలని బ్యాంకుని ఆదేశించింది.

# డిఆర్డివో అదనపు డిఆర్డివోను మర్యాదపూర్వకంగ కలసిన యం యస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ



**ములుగు జిల్లా మార్చి 18: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా యం యస్ పి అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ ఈ రోజు డిఆర్డివో శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డీవో కృపాకర్ ను మర్యాదపూర్వకంగా కలసి కొన్ని సమస్యల గురించి వారితో చర్చించి మర్యాదపూర్వకంగా అడగడం జరిగింది ఏవైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకరండీ ప్రజల సమస్యలు తీర్చడానికి డిఆర్డివో డిపార్ట్మెంట్ ఎల్లా వేళల అందుబాటులో ఉంట్టాము. అని మాట్లాడుతు. దీనికి వారు స్పందించి ఎల్లవేళలా ములుగు జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటు మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా ఎమ్మార్పియస్ నాయకులు బొచ్చు సమ్మయ్య మాదిగ గోవిందరాపేట మండల యం యస్ పి అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ తదితరులు పాలుగోన్నారు.

# ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త ఆరంభాలకు నాంది పలికే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఐశ్వర్యం నిండాలని కోరారు. యువత మంచి మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా మోహన్ గౌడ్ తెలిపారు.

# శ్రీవిద్య చావుకు కారకులెవరు

**శాంతియుతంగా ముగిసిన శ్రీవిద్య అంతక్రియలు**
**గొడవప్పుడు సకాలంలో అధికారుల స్పందన ఎందుకు కరువైంది**
**దొంగతనం అనే నిందా ఎలా మోపారు ఎవరు మోపారు**
**మహిళా డైరెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించాక సమస్యను సద్దుమనగకుండా చేసింది ఎవరు**
**ప్రత్యక్షపు దాడి పరోక్షపు పురికొల్పులపై విచారణ జరుపరెందుకు**
**శ్రీవిద్యపై జరిగిన భౌతిక దాడిని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు**
**బంగారు తల్లి శ్రీవిద్యను రాజకీయాలకు వాడుకుంటుంది ఎవరు**
**శ్రీవిద్య మరణవాంగ్మూలం కమిటీ పరిగణలోకి తీసుకుంటుందా.?**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో తీవ్రమైన కన్నీటి పర్యంతానికి గురిచేసిన ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విద్యార్థిని పెద్దమళ్ళ శ్రీవిద్య ఆత్మహత్య,మరణ వాంగ్మూలం కాకతీయ విశ్వవిద్యాలయాన్ని కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారిగా ఆలోచింపజేసిందని విద్యార్థి మేధావులు చెబుతున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అనుమానాస్పదంగా జరిగిన గొడవ విషయంలో దాడికి గురైన శ్రీవిద్య ర్యాగింగ్ తో పాటు దొంగతనం అనే నెపాన్ని మోపబడడం వల్ల తీవ్రమైన మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని రెండు రోజులుగా అన్ని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుండడం విధితమే. శ్రీవిద్య ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ చేపట్టడం కోసం కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు నియమించిన కమిటీ సోమ మంగళ వారాలు పూర్తిస్థాయిలో విచారిస్తూ మంగళవారం ఉదయం సంఘటనలో ఉన్న సీనియర్ విద్యార్థినీలను వాళ్ల వాళ్ల తల్లిదండ్రులకు అప్పగించినట్లు విశ్వాసనీయ సమాచారం. హాస్టల్స్ లో అల్లర్లు, జరుగుతుండగా ముందస్తు రక్షణలో భాగంగా సీనియర్ విద్యార్థినీలను వ్యక్తిగత పూచికత్తుతో తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని క్యాంపస్లో తీవ్రమైన చర్చ నడుస్తుంది. దానితోపాటు సీనియర్ విద్యార్థినులను ఇంటికి పంపించి వాళ్లు లేకుండా కమిటీ లో ఉన్న అధికారులు విచారణ ఎలా చేపడుతారు అంటూ విద్యార్థి సంఘాలు అప్పుడే పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. మరోవైపు లోకాయుక్తలో శ్రీవిద్య చనిపోయిన విధానంపై కేసు వేయబడగా మరణానికి సంబంధించిన పూర్తి ఆధారాలను ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను దాడికి సంబంధించిన అన్ని ఆధారాలను నివేదికల రూపంలో తక్షణమే లోకాయుక్తలో సమర్పించాలని కేయూ అధికారులతో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఆదేశాలు చేరడంతో విశ్వవిద్యాలయంలో ఒక్కసారిగా కలవరం మొదలైందని ఈ విధంగానైనా శ్రీవిద్యకు జరిగిన తీవ్రమైన అన్యాయంపై సమగ్ర విచారణ జరిగే ఆస్కారం ఉందని విద్యార్థి సంఘాలు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు. మరోవైపు శ్రీవిద్య స్వంత గ్రామంలో తన అంతక్రియలు శాంతియుతంగా జరిపించబడ్డాయని తల్లిదండ్రులు తెలుపుతూనే తన కూతురికి జరిగిన అన్యాయం మరో ఆడబిడ్డకు జరగకూడదని ఇప్పటికే తమ కూతురు మరణ విషయంపై భిన్న స్వరాలు లేవనెత్తుతున్న వ్యక్తులందరూ తప్పకుండా మూల్యం చెల్లించుకునే రోజులు వస్తాయని న్యాయపోరాటం కోసం ఎక్కడ వెనుకాడేది లేదంటూ శ్రీవిద్య ఆత్మహత్య వెనకాల దాగి ఉన్న కోణాలను అన్నింటిని కులంకషంగా బయటకు తీయాల్సిందేనంటూ



హెచ్చరిస్తున్నారు. సీనియర్ విద్యార్థినిలు సంఘటన జరగకముందు సంఘటన జరిగాక ఎవరెవరిని సంప్రదించారో ఎవరెవరితో మాట్లాడారో ఎవరి ప్రోత్సాహానికి ఎవరి ప్రోత్బలానికి విలువనిచ్చి శ్రీవిద్యపై దొంగతనమనే నెపం మోపాల్సి వచ్చిందనేది ప్రాథమిక విచారణగా కొనసాగించాల్సి ఉందంటూ శ్రీవిద్య తల్లిదండ్రులు బాహాటంగా తెలుపుతున్నారు. రూమ్ లోనే ఉన్న ల్యాప్టాప్ దొంగతనానికి గురైందని విశ్వవిద్యాలయంలో ప్రచారం కొనసాగిస్తుండడం చూడగమ్మతిగా ఉందని దీని బట్టి చూస్తే సంఘటన జరగడానికి ముందు కొన్ని రోజుల కిందట నుండే పక్కా ప్రణాళిక బద్దంగా ఇదంతా కావాలనే జరిపించినట్లుగా ఉందంటూ తల్లిదండ్రులు తీవ్రమైన ఆరోపణలు లేవనెత్తుతున్నారు. శ్రీవిద్య కుటుంబానికి తగిన న్యాయం చేస్తుండడంతో పాటు శ్రీవిద్యకు జరిగిన అన్యాయంపై కఠినమైన చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసినట్లయితే అధికారులపై తిరుగుబాటు పోరాటాలు చేయాల్సి వస్తుందని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు. శ్రీవిద్య ఆత్మహత్య విషయంలో యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కానవస్తుందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. సమగ్ర విచారణతో కూడిన నివేదిక ఆధారమే అధికారుల నిజాయితీ బయట పెట్టబోతుందంటూ చనిపోయిన శ్రీవిద్యకు న్యాయం చేస్తారా కట్టుకథలతో సమాజాన్ని నమ్మిస్తారా వేచి చూడాల్సి ఉందంటూ విద్యార్థులు ఆగ్రహం మీదున్నారు. శ్రీవిద్య మరణంపై వరుస కథనాలతో సమాజానికి సమాచారం అందిస్తున్న జై భీమ్ పత్రిక స్థానిక ఇన్వెస్టిగేటివ్ ప్రతినిధి హన్మకొండ శ్రీకాంత్.

# పింగిళి కళాశాల అభివృద్ధిలో సిఎస్ఆర్ దాత




**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హన్మకొండలో బుధవారం రోజున కార్పోరేట్ సోషల్ రెసాన్సిబిలిటీలో భాగంగా కమిటీ కన్వీనర్ డా. డి. రామకృష్ణా రెడ్డి, మెంబర్లు చేసిన కృషి ఫలితంగా ఎస్ ఆర్ మెడికల్ ఏజెన్సీకి చెందిన గాయెబు రాజేందర్ రెడ్డి లక్షా ఐదు వేల రూపాయల విలువ కలిగిన మల్టీ విటమిన్ సిరప్ లు, ఆకలికి ఎంజైమ్ టానిక్ లు, రక్త హీనతకు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు మొదలైన విద్యార్థులకు ఉపయోగపడే మెడిసిన్స్ కళాశాల ప్రిన్సిపల్ కు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ కు అంద జేశారు. ప్రిన్సిపల్ లెఫ్ట్నెంట్, ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ ఆర్) లో భాగంగా దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అనారోగ్యం బారిన పడకుండా వారు ఉత్సాహంగా చదువుకునే విధంగా జి. రాజేందర్ రెడ్డి మందులను అందించడం అభినందనీయమని తెలిపి, వారిని సన్మానించారు. సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేరు, ప్రతిష్ట కలిగిన కళాశాలలో విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని అన్నారు. సి ఎస్ ఆర్ కమిటీ కన్వీనర్ డా. డి. రామకృష్ణా రెడ్డిని, కమిటీ మెంబర్లు సామ్యూల్ ప్రవీణ్, డా. జి. రేణుక, డా. పద్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. సుభాషిణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఎస్. మధు, లఖాన్ సింగ్, ఎన్సిసి ఆఫీసర్ సువర్ణ, రాజేశ్వరి, సునీత తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# వైమానిక దాడిలో భద్రతా చీఫ్ అలీ లరిజానీ మృతి

**అధికారికంగా ప్రకటించిన ఇరాన్**

**(ఇరాన్ జై భీమ్ న్యూస్)**



ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లరిజానీ ఒక వైమానిక దాడిలో మరణించారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ జరిపిన దాడిలోనే ఆయన మరణించారని అంతకుముందు వార్తలు రాగా, తాజాగా ఇరాన్ ప్రకటనతో వాటికి బలం చేకూరింది. ఈ దాడిలో లరిజానీతో పాటు ఆయన కుమారుడు, అంగరక్షకులు కూడా ప్రాణాలు కోల్పోయారని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది. "ఇరాన్, ఇస్లామిక్ విప్లవ పురోగతి కోసం జీవితాంతం పోరాడిన ఆయన, చివరకు తన చిరకాల ఆకాంక్షను నెరవేర్చుకున్నారు. దైవ పిలుపునకు సమాధానమిచ్చి 'సేవలోనే అమరత్వాన్ని పొందారు" అని కౌన్సిల్ ఆయన మరణంపై విడుదల చేసిన ప్రకటనలో కొనియాడింది. లరిజానీ మరణంతో పశ్చిమాసియాలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కలెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు డిమాండ్.. దళిత మహిళల ఆవేదన

**జనగామ(జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఇద్దరు దళిత మహిళలు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులపై కూడా సీఐ సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆరు నెలల క్రితం మాజీ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో "ఇందిరా మహిళా శక్తి" పథకం కింద ప్రతి ఒక్కరికి రూ. 3 లక్షల రుణం మంజూరు చేసి, ఒక మహిళకు టీ స్టాల్, మరొక మహిళకు విజయ డైరీ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసి ఉపాధి కల్పించారు. అప్పటి నుండి మహిళలు క్రమం తప్పకుండా లోన్ చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రస్తుత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గత వారం రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఈ డబ్బాలను తొలగించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం జేసీబీలు, డోజర్లతో డబ్బాలను తొలగించే ప్రయత్నం చేయగా, మహిళలు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ వినతులు పట్టించుకోకుండా నిరంతరం వేధింపులు కొనసాగు తున్నాయని ఆరోపిస్తూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయిస్తూ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (గాఞా) కూడా దాఖలు చేసినట్లు తెలిపారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని హామీ ఇచ్చి, కొద్ది నెలల్లోనే తమ ఉపాధిని దూరం చేయడం అన్యాయమని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బాల ద్వారా పెద్దగా లాభం రాకపోయినా, కష్టపడి నెలనెలా లోన్ చెల్లిస్తున్నామని, ఇప్పుడు వాటిని తొలగిస్తే మిగిలిన లోన్ ఎలా చెల్లించాలంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# యూట్యూబర్ వైష్ణవి హత్య కేసు.. భర్త అరెస్టు

**జగిత్యాల, జై భీమ్ న్యూస్**

జగిత్యాల జిల్లాకు చెందిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ఆమె భర్త హరిబాబును పోలీసులు అరెస్టు చేశారు. వైష్ణవి హత్యకు సంబంధించిన వివరాలను కోరుట్ల సీఐ మీడియాకు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్ల మండలంలోని మాదాపూర్‌కు చెందిన దుర్గాప్రసాద్, రాణి దంపతుల కుమార్తె వైష్ణవి. కొంతకాలంగా వైష్ణవి వీడియోలు తీస్తూ యూట్యూబ్ ద్వారా పేరు తెచ్చుకుంది. కొద్దినెలల హరిబాబు అనే యువకుడితో ఏర్పడిన స్నేహం ఆ తర్వాత ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలకు కట్నం విషయంలో అంగీకారం కుదరలేదు. కట్నం ఇవ్వాలని హరిబాబు తల్లిదండ్రులు చెప్పగా, వైష్ణవి తల్లిదండ్రులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. కట్నం లేకుండా వివాహానికి అంగీకరించమని తల్లిదండ్రులు చెప్పడంతో హరిబాబు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ తర్వాత కోలుకున్న హరిబాబు, పెద్దలను కాదని గత సంవత్సరం మే 29న వెంకటాపూర్ గ్రామశివారులో వైష్ణవిని వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత నుంచి దంపతులు అత్తారింటిలో ఉంటున్నారు. ఆ తర్వాత హరిబాబు, తల్లిదండ్రులు కట్నం గురించి అడుగుతుండటంతో వైష్ణవి తల్లిదండ్రులు రూ. 5 లక్షలకు రెండు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇచ్చారు. గత కొన్నిరోజులుగా హరిబాబు అదనపు కట్నం కోసం వైష్ణవిని వేధింపులకు గురి చేశాడు. వైష్ణవి నాలుగు నెలల గర్భవతి. అయినప్పటికీ అత్తింటివారు కట్నం వేధింపులు ఆపలేదు. ఈ క్రమంలో నిన్న భర్త హరిబాబు భార్య వైష్ణవిని హత్య చేసి పరారయ్యాడు. వైష్ణవి విగతజీవిగా పడిఉండటంతో కోరుట్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. వైష్ణవి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అవగాహనే ఆయుధం

### హసన్‌పర్తిలో చైతన్య కార్యక్రమం

**హన్మకొండ, 18 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా హసన్‌పర్తిలో వినియోగదారుల చైతన్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హసన్‌పర్తి వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో "వినియోగదారుల చైతన్యం -- హక్కుల సాధన" అనే కరపత్రాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వట్టె చేరాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ వట్టె చేరాలు మాట్లాడుతూ, నేటి సమాజంలో వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్లో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆఫర్లకు లోనై నాణ్యతలేని వస్తువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి కొనుగోలు సమయంలో బిల్లు లేదా రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, అదే వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రధాన ఆధారం అవుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాలు కూడా అధికమవుతున్నాయని, యజమాన్యం ప్రత్యక్షంగా కనిపించకపోవడం వల్ల చాలామంది మోసపోతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని సూచించారు. అనంతరం అనుమాండ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ థీమ్‌గా "సురక్షితమైన ఉత్పత్తులు -- నమ్మకమైన వినియోగదారులు"ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ థీమ్‌కు అనుగుణంగా వినియోగదారులలో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు.



వినియోగదారుల కమిషన్ పరిధిలో వస్తువుల నాణ్యత, సేవల లోపాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు సేవలు, తూనికలు-కొలతలు, కొనుగోలు-అమ్మకాల అంశాలు వస్తాయని వివరించారు. వినియోగదారుడికి ఎలాంటి అన్యాయం జరిగినా ఎటువంటి రుసుము లేకుండా కమిషన్‌లో ఫిర్యాదు చేసి పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరించబడుతున్నాయని, ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇటీవలి కాలంలో వినియోగదారుల్లో చైతన్యం పెరుగుతూ, మోసపోయిన వారు కమిషన్‌ను ఆశ్రయించి నష్టపరిహారం పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దామెరుప్పుల దేవేందర్, తోపేల రమేష్, మీసరగొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట

### 'చేతన' మెంటల్ హెల్త్ - వెల్‌బీయింగ్ సెంటర్ ప్రారంభం

**హన్మకొండ, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల వంటి దుర్ఘటనలను నివారించేందుకు కాకతీయ యూనివర్సిటీ కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సిటీ ప్రాంగణంలో 'చేతన' పేరుతో మెంటల్ హెల్త్ అండ్ వెల్‌బీయింగ్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు నూతన దిశగా అడుగు వేసింది. ఇటీవలి కాలంలో పోటీ పరీక్షల ఒత్తిడి, విద్యా భారం, ర్యాగింగ్, కుటుంబ మరియు వ్యక్తిగత సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు మానసికంగా కుంగిపోకుండా ఉండేందుకు, వారికి సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 'చేతన' సెంటర్ విద్యార్థులకు కౌన్సెలింగ్ సేవలు, భావోద్వేగ మద్దతు, ఒత్తిడి నియంత్రణ పద్ధతులు అందించడమే కాకుండా, వారి సమస్యలను గోప్యతతో పరిష్కరించే విధంగా పనిచేయనుంది. ఈ సెంటర్‌లో ప్రత్యేకంగా నలుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందాన్ని నియమించారు. ఈ బృందం విద్యార్థులతో ప్రత్యక్షంగా, అవసరమైతే వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు సూచిస్తుంది.




అవసరమైతే సైకాలజిస్టులు, కౌన్సెలర్ల సహాయం కూడా అందించనున్నారు. అంతేకాకుండా, విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు అవగాహన సదస్సులు, వర్క్‌షాప్‌లు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి సమస్యలైనా దాచిపెట్టకుండా ముందుకు వచ్చి చెప్పాలి. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమే. ప్రతి విద్యార్థి సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో చదువుకునే వాతావరణం కల్పించడం మా బాధ్యత అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంతో పాటు ముందస్తు జాగ్రత్త చర్యలకూ ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. యూనివర్సిటీ వర్గాల ప్రకారం, 'చేతన' సెంటర్ ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించడం, ఆత్మహత్యలపై అవగాహన కల్పించడం, అవసరమైన సమయంలో సహాయం అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు పెంపొందించి, జీవితంపై నమ్మకాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తీసుకున్న ఈ చర్యను అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు స్వాగతిస్తున్నారు. 'చేతన' సెంటర్ ప్రారంభం కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల సంక్షేమానికి మరింత బలం చేకూర్చే కీలక నిర్ణయంగా భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు సాదిక్ పాషా మృతదేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**గోవిందరావుపేట మార్చి 18: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈ రోజు గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్నయ్య సాదిక్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహాన్ని సందర్శించి సాధిక్ పాషా భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. సాదిక్ పాషా కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎలావేళలా అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చూచనల మేరకు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహానాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణయ్య మాజీ ఎంపీపీ, చిట్టీమల్ల సమ్మయ్య జిల్లా సీనియర్ నాయకులు, సూడి శ్రీనివాస్ రెడ్డి, వెలిశాల స్వరూప, కొమరం ధనలక్ష్మి, తాటికొండ శ్రీనివాస్, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, యలవర్తి శ్రీనివాసరావు, లకావత్ చందులాల్, పోరిక విజయరామ్, ఏలకుల ధనంజయ, ప్రవీణ్ కుమార్ చల్లా, పాండు వర్ధం చందర్ రాజు శ్యామల, సమ్మిరెడ్డి, నామ పూర్ణ అజ్మీర సురేష్, భూక్య మోహన్ రాథోడ్ గాంధీ, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు



# ఈమెయిల్ బెదిరింపుతో వరంగల్ కోర్టులో ఉద్రిక్తత - భద్రత కట్టుదిట్టం




**హన్మకొండ, మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని జిల్లా కోర్టుకు బుధవారం ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశం అందినట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే బాంబ్ డిస్పోజల్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించింది. సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తనిఖీల్లో బాంబు డిటెక్షన్ పరికరాల సహాయంతో ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కోర్టు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు తెలిపారు. పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని స్పష్టం చేస్తూ, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రస్తుతం కోర్టు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతుండగా, పోలీసులు అప్రమత్తంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# రైతుభరోసా ఒకేసారి అందించాలి: ఎంఆర్పీఎస్ నేత రాజయ్య మాదిగ డిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి / జై భీమ్ న్యూస్ :**



రైతులకు అందించాల్సిన రైతుభరోసా నిధులను విడతల వారీగా కాకుండా ఒకే సారి విడుదల చేయాలని ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాసంగి పంటల సాగు ప్రారంభానికి ముందే రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇప్పటి వరకు అందించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో నిధులు అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది రైతులపై ఆర్థిక భారం మరింత పెంచుతోందని తెలిపారు. ప్రభుత్వం ఈ నెల 22వ తేదీన రైతుభరోసాను మూడు విడతలుగా విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, ఆ రోజు కేవలం ఒక ఎకరం భూమి కలిగిన రైతులకు మాత్రమే నిధులు జమ చేయడం వల్ల మిగిలిన రైతులు నిరీక్షణలో పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ విధంగా విడతల వారీగా నిధులు విడుదల చేయడం రైతులకు అనేక ఇబ్బందులను కలిగిస్తోందని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరగతి రైతులు తమ వ్యవసాయ పనులను సమయానికి ప్రారంభించాలంటే ఒకేసారి నిధులు అందడం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. విడతల విధానం వల్ల రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడంలో ఆలస్యం జరుగుతోందని, దీని ప్రభావం పంటలపై పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుభరోసా నిధులను ఒకే విడతలో విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను గుర్తించి, వారి ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

# నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడి అధికారిని మర్యాదపూర్వ కలిసి శాలువ కప్పి పుష్ప కుచ్చం ఇచ్చిన మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ

**ములుగు మార్చి 18: జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా కేంద్రకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సి కార్పొరేషన్ జిల్లా అధికారి ఈడి ధర్మనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా ఎమ్మార్పియస్, యం యస్ పి నాయకులు యం యస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మేడిపల్లి శ్యాంబాబు మాట్లాడుతూ నూతనంగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి అధికారిగా రావడం మేము సాధారణంగా ఆహ్వానిస్తున్నాం ఎస్సిలకు ఎస్సి కార్పొరేషన్ లోన్స్ అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్క దళితులకు వచ్చే విధంగా చేయలి దళిత బిడ్డలకు ఆర్థిక వివక్ష అసమానతలు మా జాతుల గడ్డ పరిస్థితులు తెలిసిన వ్యక్తి విద్యను జ్ఞానాన్ని ఆయుధంగా మలుచుకొని ఆర్థిక పరిస్థితులను అధిగమించి చిన్న తరహా ఉద్యోగ స్థాయి నుండి మొదలుకొని ఈరోజు నూతన జిల్లా ఉన్నత అధికారిగా వచ్చిన ధర్మం నాయకులు సాధారణంగా ఆహ్వాన శుభాకాంక్షలు ఎంఆర్పిసి నాయకులు తెలుపుతున్నారు తమరికి తెలిసిన విషయమే ఏ జిల్లాలో ఉండబడిన మాదిగలు మాదిగ ఉపకులాలు ఎంత అతడు స్థాయిలో ఉన్నారు మీరు గమనించి నూతన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎస్సీలుగా ఉన్న దళితులకు కేటాయించే అటువంటి ప్రతి ఒక్క రూపాయిని అట్టడుగు వర్గాల్లో ఉన్నటువంటి దళితులకు చేరే విధంగా ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు ప్రజలకు అందే విధంగా మీరు వెనకబడిన జాతుల చైతన్యం కోసం పీఎస్సీలకంగా పనిచేస్తారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి రవి మాదిగ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కార్డు శ్యామ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండలం నాయకులు నంద్యాల సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కొత్తి కార్తీక్ మాదిగ

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# యాసంగి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్





**హన్మకొండ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణ పై వ్యవసాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో దాన్యము డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలని, అనంతరం బియ్యాన్ని ఎఫ్ సి ఐ కి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రెటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీని. అంబెడ్కర్ అభయహస్తం ఇచ్చి మాట నిలుపుకోవాలి

లంజపెల్లి సారయ్య ప్రజా నాయకుడు



**మంగపేట మార్చి 18: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు ఎస్సి దళిత సామజిక వర్గానికి చెందిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సిలకు అంబెడ్కర్ అభయహస్తం 12 లక్షలు అమలు చేసి ప్రతి హార్షులు అయినటువంటి వారికీ 12 లక్షలు ఇస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. అప్పుడు చెప్పిన హామీని ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు చేయలేదు రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అంబెడ్కర్ అభయహస్తం అసంబ్లీ లో మాట్లాడి అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజులలో ఇస్తాము అన్నారు. ఇప్పటికి 3 సంవత్సరాలు గడుస్తున్నా అంబెడ్కర్ అభయహస్తం ఊసే లేదు ఇప్పుడు జరిగే అసెంబ్లీ క్యాబినెట్లో చర్చించి అంబేద్కర్ అభయహస్తం 12 లక్షలు అమలు చేయాలని దళిత ప్రజా నాయకులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దళితులకు మాట చెప్పుడేన చెప్పిన మాట నిలపెట్టుకుంట్టరా అని మండల దళిత ప్రజలు హెచ్చరిస్తున్నారు అంబెడ్కర్ అభయహస్తం గురించి రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క చోరువ తీసుకొని దళితులకు అంబెడ్కర్ అభయహస్తం అమలు చేయాలి అని కోరుకుంటున్నాం.

## దొడ్డు బియ్యంను వెంటనే షిఫ్ట్ చేయాలి పౌరసరఫరాల అధికారికి వినతి పత్రం ఇచ్చిన ములుగు జిల్లా రేషన్ డీలర్లు



**ములుగు మార్చి 18: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు జన్ను రవి ఈ రోజు రేషన్ డీలర్లను అందరిని పిలిపించి ములుగు జిల్లా పౌరసరఫర అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జన్ను రవి మాట్లాడుతు రేషన్ షాపులలో నిల్వ ఉన్నటువంటీ దొడ్డు బియ్యము ప్రభుత్వం వెంటనే లిఫ్ట్ చేయాలి. కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం ప్రజలకు ఇవ్వాలని నిర్ణయించి నది అప్పటికే డీలర్ల వద్ద నిలువ ఉన్న దొడ్డు బియ్యం డీలర్ల వద్ద తీసుక వెళ్లకుండా తర్వాత తీసుకువెళ్తామని ప్రభుత్వం చెప్పి సంవత్సరం గడిచిన తీసుకపోవడం లేదు దానివల్ల బియ్యం పురుగులు పట్టి తుట్టెలు కడుతున్నది రాబోయే ఏప్రిల్ మే జూన్ మూడు నెలలకు ఒకేసారి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది బియ్యాన్ని నిల్వ ఉంచుకోవడానికి కూడా ఇబ్బంది కలుగుతున్నది జిల్లా సివిల్ సప్లై అధికారి వెంటనే బియ్యాన్ని తీసుకు వెళ్లవలసిందిగా డీలర్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జన్ను రవి జిల్లాలోని మండలాల అధ్యక్షులు కూరాకుల రమాదేవి నరసన్న రాజునాయక్ రాంబాబు సునీల్ కమలాకర్ సుమన్ గాంధీ జిల్లాలోని డీలర్లు అందరూ హాజరైనారు

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు సాదిక్ పాషా మృతదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**గోవిందరావుపేట మార్చి 18: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈ రోజు గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్నయ్య సాదిక్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహాన్ని సందర్శించి సాధిక్ పాషా భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. సాదిక్ పాషా కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎలావేళలా అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చూచనల మేరకు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ తాటి కృష్ణయ్య మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి వెలిశాల స్వరూప కొమరం ధనలక్ష్మి తాటికొండ శ్రీనివాస్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు యలవర్తి శ్రీనివాసరావు లకావత్ చందులాల్ పోరిక విజయరామ్ ఏలకుల ధనంజయ ప్రవీణ్ కుమార్ చల్లా పాండు వర్ధం చందర్ రాజు శ్యామల సమ్మిరెడ్డి నామ పూర్ణ అజ్మీర సురేష్ భూక్య మోహన్ రాథోడ్ గాంధీ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## కారుణ్య నియామకం

**(కేయూ జై భీమ్ న్యూస్)**



మార్చి 2025లో మరణించిన యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కార్యాలయ సిబ్బంది కామాటి జి. రాజయ్య సతీమణి గుడిబోయిన మంజుల కి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించబడింది. ఆమెను యూనివర్సిటీ కేంద్ర గ్రంథాలయంలో నియమిస్తూ నియామక ఉత్తర్వులను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అందజేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## యాసంగి రైతు భరోసా పథకం కోసం రైతులకు ముఖ్య విజ్ఞప్తి - మార్చి 25 చివరి తేదీ

మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

యాసంగి రైతు భరోసా పథకం 2025-26 కింద లబ్ధి పొందదలచిన రైతులు తక్షణం అవసరమైన పత్రాలు సమర్పించాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 28 ఫిబ్రవరి 2026 నాటికి కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన రైతులు ఆలస్యం చేయకుండా తమకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఈఓ)లను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులను దరఖాస్తు ఫారంతో పాటు జత చేసి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కీలక ఆర్థిక సహాయం అందరికీ చేరేందుకు రైతులు సమయానికి చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఏవైనా కారణాల వల్ల బ్యాంక్ ఖాతా వివరాలు లేదా మొబైల్ నంబర్ మార్పులు అవసరమైతే, రైతులు సంబంధిత ాజూాల ద్వారా వాటిని సవరించుకోవచ్చని తెలిపారు. సరైన వివరాలు లేకపోతే పథకం ప్రయోజనాలు అందకుండా ఉండే అవకాశముందని హెచ్చరించారు. కాగా, దరఖాస్తుల సమర్పణకు మార్చి 25, 2026 ను చివరి తేదీగా నిర్ణయించినందున, రైతులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## కాజిపేట్ ఆటో డ్రైవర్లకు కఠిన హెచ్చరిక - ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్





**కాజీపేట, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కాజిపేట్ ప్రాంతంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తున్న ఆటో డ్రైవర్లపై పోలీసులు కఠిన చర్యలకు దిగారు. కాజిపేట్ ట్రాఫిక్ పీస్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో షాయంపేట జంక్షన్ వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఆటోలలో డీజే సౌండ్ బాక్స్‌లు, లౌడ్ స్పీకర్‌లు అమర్చడం నిషేధమని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని స్పష్టం చేశారు. అలాగే సరైన పత్రాలు లేకుండా ఆటో నడపరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నియమాలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఒక ఆటోలో అమర్చిన డీజే సౌండ్ సిస్టమ్‌ను జేసీబీ సహాయంతో ధ్వంసం చేయడం జరిగింది. ఈ చర్య ద్వారా ఇతర డ్రైవర్లకు గట్టి హెచ్చరిక పంపినట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పదోన్నతితో మహబూబాబాద్‌కు బదిలీ

కే. వేణు గోపాల్‌కు ఆత్మీయ వీడ్కోలు



**హన్మకొండ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో సుదీర్ఘకాలంగా సూపరింటెండెంట్‌గా సేవలందించిన కే. వేణు గోపాల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి నియమితులైన సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ, వేణు గోపాల్ తన విధుల్లో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సహచరులతో కలిసిమెలిసి పనిచేసే తత్వం కార్యాలయానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సూపరింటెండెంట్‌గా ఆయన అందించిన సేవలు విభాగ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని కొనియాడారు. కొత్త బాధ్యతల్లోనూ అదే ఉత్సాహం, సమర్థతతో ముందుకు సాగుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సహచర ఉద్యోగులు మాట్లాడుతూ, వేణు గోపాల్ అందరితో స్నేహపూర్వకంగా మెలగడం, సమస్యల పరిష్కారంలో ముందుండటం, కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడం వంటి లక్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజేశ్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రూబీనా అఫ్రోజ్, డెమో వి. అశోక్ రెడ్డి, ఎస్.ఓ ప్రసన్న కుమార్, ఎస్.ఈ చంద్రశేఖర్, డీపీఓ రుక్ముద్దీన్, సీనియర్ అసిస్టెంట్లు ఫాతిమా, శ్రీకాంత్, పద్మ, జూనియర్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. చివరగా సిబ్బంది అందరూ కలిసి వేణు గోపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్ సేవలకు విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే-163జి పనులు: భూమి కోల్పోయిన రైతులతో ఆర్బిట్రేషన్

**వరంగల్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే--163జి అభివృద్ధి పనుల నేపథ్యంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులపై అధికారులు ఆర్బిట్రేషన్ నిర్వహించారు. గీసుకొండ మండలం ఉకల్, నెక్కొండ మండలం వెంకటాపురం, అలంకానిపేట, నెక్కొండ, పత్తిపాక, పర్వతగిరి మండలం ఏనుగల్, సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులతో ఈ సమావేశం జరిగింది. భూసేకరణకు సంబంధించిన పరిహారం, ఇతర సమస్యలపై రైతుల అభ్యంతరాలను అధికారులు స్వీకరించి, వాటి పరిష్కారంపై చర్చించారు. రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, ఆర్డీవోలు, వరంగల్ నర్సంపేట సుమ ఉమారాణిలు, సంబంధిత మండలాల తాసిల్దారులు రైతులు పాల్గొన్నారు.



# పేదలకు చేరువలో నాణ్యమైన వైద్యం

**హసన్‌పర్తిలో మెగా వైద్య శిబిరం విజయవంతం**

**హసన్‌పర్తి, 18 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రభుత్వ లక్ష్యంతో హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విశేష స్పందనను పొందింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం ఈ ప్రత్యేక శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేని స్పెషలిస్టు సేవలు ఒకే చోట లభించడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చారు. స్త్రీ రోగ నిపుణులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, ఆర్థోపెడిక్ (ఎముకలు–కీళ్లు) నిపుణులు, కంటి వైద్యులు, పిల్లల వైద్యులు, దంత వైద్యులు రోగులను పరీక్షించి తగిన చికిత్స అందించారు. శిబిరంలో మొత్తం 408 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, అవసరమైన రక్త పరీక్షలు కూడా చేశారు. పరీక్షల అనంతరం రోగులకు





ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 54 మందిని మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం (మహాత్మా గాంధీ మెమోరియల్) ఆసుపత్రికి రిఫర్ చేశారు. విభాగాల వారీగా సేవలను పరిశీలిస్తే, కంటి పరీక్షలు 62 మందికి, దంత పరీక్షలు 32 మందికి, స్త్రీల వైద్య పరీక్షలు 65 మందికి, ఆర్థోపెడిక్ సేవలు 115 మందికి, పిల్లల వైద్య పరీక్షలు 18 మందికి, జనరల్ మెడిసిన్ సేవలు 116 మందికి అందించారు. ఈ గణాంకాలు శిబిరానికి ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందనను ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనా వాణి, జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ ప్రదీప్ రెడ్డి, ఎంఆర్వో పూజారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండల వైద్యాధికారి డా. రామ్ భార్గవ్ ఆధ్వర్యంలో డా. కృతిక, డా. ప్రహసిత్, డా. సురేష్, డా. మల్లేష్, డా. క్రాంతి, డా. మానస, డా. విజయ, డా. సాయి శ్రీ, డా. భరత్ తదితర వైద్యులు సేవలు అందించారు. నర్సింగ్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో సుమనా వాణి, ఎంఆర్వో పూజారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, ముందస్తు పరీక్షల ద్వారా అనేక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని పేర్కొన్నారు. మొత్తంగా, ఈ మెగా వైద్య శిబిరం గ్రామీణ ప్రజలకు నిపుణుల వైద్య సేవలను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించగా, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.

## ర్యాగింగ్ వేధింపులే శ్రీవిద్య ఆత్మహత్యకు కారణం: విద్యార్థి జేఏసీ ఆగ్రహం



**కేయూ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గంలోని బనిగండ్లపాడు గ్రామం (ఎర్రుపాలెం మండలం)కు వెళ్లిన విద్యార్థి నేతలు, ఆత్మహత్యకు పాల్పడిన శ్రీవిద్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, శ్రీవిద్య ఆత్మహత్యకు ప్రధాన కారణం యూనివర్సిటీలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసిన ర్యాగింగ్‌ేనని తీవ్ర ఆరోపణలు చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ర్యాగింగ్ జరుగుతున్నప్పటికీ హాస్టల్ డైరెక్టర్, కేర్ టేకర్, జాయింట్ డైరెక్టర్లు ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా యూనివర్సిటీ అధికారులు మేల్కొని, సీనియర్లు జూనియర్లను వేధించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు. శ్రీవిద్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయించి, యూనివర్సిటీల్లో హాస్టల్ వసతులు మెరుగుపరచాలని సూచించారు. యూనివర్సిటీలో సరిపడా హాస్టల్ గదులు లేకపోవడంతో ఎక్కువ మంది విద్యార్థులు ఒకే గదిలో ఉండాల్సి వస్తోందని, దీనివల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీవిద్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడతామని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు మాచర్ల శరత్ గౌడ్, కొర్ర రాజ్‌కుమార్, మూచర్ల శ్రీధర్, శంకర్, రవి, రమేష్, శ్రీకాంత్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు డా. జట్టి రాజేందర్ ఎంపిక

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**



తమిళనాడులోని మధురై కామరాజ్ యూనివర్సిటీలో ఈనెల 21 22 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీకి చెందిన డా. జట్టి రాజేందర్ ఎంపికయ్యారు. "డైనమిక్స్ ఆఫ్ ఇండియన్ ఫెడరలిజం: ఏ వే అహెడ్" అనే ప్రధాన అంశంపై జరుగుతున్న ఈ సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా "భారత సమాఖ్యవాదంలో సహకార మరియు సంఘర్షణాత్మక గతిశీలత" అనే అంశంపై డా. రాజేందర్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఈ మేరకు తనకు అధికారిక ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. డా. జట్టి రాజేందర్ కాకతీయ యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. అకడమిక్ రంగంలో ఆయనకు విశేష అనుభవం ఉండగా, ఇప్పటివరకు 10కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలను సమర్పించారు. జాతీయ స్థాయి సదస్సుకు ఎంపిక కావడం పట్ల యూనివర్సిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్‌తో పాటు పలువురు అధ్యాపకులు, సహచరులు డా. రాజేందర్‌ను అభినందించారు.

## వాటర్ లీకేజీ వల్ల గ్రామస్తులు త్రాగునీరుకి ఇబ్బందులు పడుతున్నారు

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్**

**ఏటూరునాగారం మార్చి 18: జై భీమ్ న్యూస్**



ఏటూరు నాగారం :- ముల్లగట్ట ( గుర్రంపేట ) మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లీకేజీ ఉండటం వలన గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని ముల్లగట్ట ( గుర్రంపేట) పంచాయతీ పరిధిలో వాటర్ ట్యాంక్ లీకేజీ ఉండటం వలన పేద ప్రజలు పనికి వెళ్లి వచ్చి నీలు పూర్తిస్థాయిలో లేక వాటర్ ట్యాంక్ లీకేజ్ ఉండటం వలన గ్రామస్తులంతా కనీసం త్రాగడానికి నీళ్లు పూర్తిస్థాయిలో లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతం లో అధికారులకు తెలియజేసిన గాని అధికార యంత్రాంగం ఆ వాటర్ ట్యాంకు దగ్గరికి వచ్చి చూసి వెళ్తున్నారు గాని ఆ ట్యాంకు సమస్య పరిష్కరించడం లేదు ఆ యొక్క గ్రామంలో గ్రామ ప్రజలకు ఓట్లు లేవా ఓట్ల కోసం గ్రామాలకు వచ్చి ఓట్లు వేయండి మీకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని అంటున్నారు గానీ కనీసం గ్రామంలో నీరు కూడా లేక ప్రజలు భయంగాలను గురవే పరిస్థితి కనపడుతుంది దాంతోపాటు గ్రామస్తులు భవిష్యత్తు ఎన్నికలు పార్టీ నాయకులు గ్రామాల్లోకి వస్తే వారికి తగిన గుణపాఠం చెప్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్స్ (రంజాన్ తోఫా) పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ**




**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న "రంజాన్ తోఫా" కిట్స్‌ను వరంగల్ ఎల్బీనగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ , వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం పరస్పర ప్రేమ దయ త్యాగానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత సోదరా భావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి మైనార్టీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కొనియాడిన మంత్రి.మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం 3500 "ఈద్ కా తోఫా" లను అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్వదినం అందరికీ శాంతి సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు ఈద్గా తోఫా లా అందజేత వల్ల నిరుపేద ముస్లింలు పండుగను సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పార్టీ నాయకులు మరియు అధికారులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## పింగిళి మహిళా కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ దాత సహకారం




**హన్మకొండ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ ఠ పీజీ కళాశాల (అటానమస్) అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ద్వారా దాతలు ముందుకు రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ ఆర్ మెడికల్ ఏజెన్సీకి చెందిన గాయెబు రాజేందర్ రెడ్డి సుమారు రూ.1.05 లక్షల విలువైన మల్టీవిటమిన్ సిరప్స్, ఆకలి పెంచే ఎంజైమ్ టానిక్స్, రక్తహీనత నివారణకు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు తదితర ఔషధాలను కళాశాల ప్రిన్సిపల్ మరియు హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రిన్సిపల్ చంద్రమౌళి, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడితేనే వారు ఉత్సాహంగా చదువుల్లో రాణిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజేందర్ రెడ్డి అందించిన ఔషధ సహాయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. దాత గాయెబు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన ఈ విద్యాసంస్థలో విద్యార్థులకు సేవ చేయడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సిఎస్ఆర్ కమిటీ కన్వీనర్ డా. డి. రామకృష్ణా రెడ్డి, కమిటీ సభ్యులు సామ్యూల్ ప్రవీణ్, డా. జి. రేణుక, డా. పద్మల కృషి విశేషమని అభినందనలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. సుభాషిణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఎస్. మధు, లఖాన్ సింగ్, ఎన్‌సీసీ అధికారి సువర్ణతో పాటు రాజేశ్వరి, సునీత తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన తప్పనిసరి - అదనపు కలెక్టర్ ఎన్. రవి



**హన్మకొండ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వినియోగదారులు తమ హక్కులపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి వినియోగదారులను చైతన్యపరిచినప్పుడే నాణ్యత ప్రమాణాలు కలిగిన ఉత్పత్తుల వినియోగం పెరుగుతుందని తెలిపారు. నాణ్యత లేని, నకిలీ ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మార్కెట్లో పెరుగుతున్న అసత్య ప్రకటనలు, ఆన్‌లైన్ మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపులు, ఈ–కామర్స్ సేవలు విస్తృతంగా వినియోగంలో ఉన్నందున, వినియోగదారులు ప్రతి లావాదేవీలో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఉత్పత్తి వివరాలు, గడువు తేదీలు, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలన్నారు. ఎలాంటి లోపాలు గమనించినా ఫిర్యాదు చేయడానికి సంకోచించకూడదని సూచించారు. ప్రజల్లో చైతన్యం పెరిగినప్పుడే మోసాల నుండి రక్షణ పొందవచ్చని, నాణ్యమైన వస్తువులను ఎంపిక చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యాసంస్థలు, మహిళా సంఘాలు, గ్రామీణ సంస్థలు కలిసి వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రతాప్ సింగ్ ఠాగూర్, వరంగల్ కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రావుల జగదీష్ ప్రసాద్, అనుమాండ్ల విద్యాసాగర్, ఓరుగల్లు కన్స్యూమర్ ఫోరం అధ్యక్షుడు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించడంలో అధికారులు ముఖ్య సూచనలు అందించారు.

## శ్రీవిద్యకు సంతాపం

**(కేయూ జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయ (ఎం .ఎస్ సి )(5 ఇయర్) ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ రెండవ సంవత్సర విద్యార్థిని శ్రీవిద్య ఆకస్మిక మరణానికి సంతాపంగా రసాయన విభాగం లో విభాగ అధిపతి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ వి. రామచంద్రం, కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి .మనోహర్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ సుమలత తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని శ్రీవిద్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఘనంగా పాత్ ఫైండర్ పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రంలోని పాత్ ఫైండర్ పాఠశాలలో ఉగాది, రంజాన్ పండుగలను సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాత్ ఫైండర్ పాఠశాల డైరెక్టర్ లయన్ ఎన్ వెంకటేశ్వర్ రావు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ,"ఉగాది మనకు కొత్త ఆశలు, కొత్త ఆరంభాలను అందించే పండుగ కాగా, రంజాన్ మనకు సహనం, నియమం, దానం వంటి విలువలను నేర్పుతుంది. ఈ రెండు పండుగలను కలిసి జరుపుకోవడం ద్వారా మత సామరస్యానికి మంచి ఉదాహరణ చూపిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించి, ఉగాది పచ్చడి యొక్క ఆరు రుచుల జీవన సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని నృత్యాలు, గేయాలు, కవితలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాసం ప్రాముఖ్యత, సహనం, సేవా భావం గురించి ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు మత సామరస్యాన్ని ప్రతిబింబించే ప్రసంగాలు, నాటికలు ప్రదర్శించారు. ఈ వేడుకలు శాంతి, సహకారం, స్నేహభావం వంటి విలువలను ప్రతిబింబించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యండి సుభానోద్దీన్ మాట్లాడుతూ,"విద్యార్థుల్లో నైతిక విలువలు, సాంస్కృతిక అవగాహన, మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




## ఓఆర్ఆర్‌పై ప్రమాదకర కూడళ్ల వద్ద సైన్‌బోర్డుల ఏర్పాటు




**హన్మకొండ, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**




రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా ఓఆర్ఆర్ (ఓఆర్ఆర్) పై కీలక చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు లోనయ్యే ఐదు ముఖ్య కూడళ్ల వద్ద ఇరువైపులా మొత్తం 10 హెచ్చరిక సైన్‌బోర్డులను ఏర్పాటు చేశారు. రెడ్డిపురం క్రాస్ రోడ్, పెగడపల్లి క్రాస్ రోడ్, ముచర్ల క్రాస్ రోడ్, చింతగట్టు క్రాస్ రోడ్, దేవన్నపేట క్రాస్ రోడ్ ప్రాంతాల్లో ఈ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేయూ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, వాహనదారులు వేగ పరిమితులు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఈఏంఆర్ఎస్, గిరిజన ఆశ్రమ పాఠశాలలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**నిర్లక్ష్యంపై హెచ్ఎం, వార్డెన్లకు షోకాజ్ నోటీసులు**
**ఫిర్యాదు పెట్టెల ఏర్పాటు తప్పనిసరి**



**మహబూబాబాద్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ బుధవారం కొత్తగూడ మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)తో పాటు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు)లను సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. ఈఎంఆర్ఎస్‌లో తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టాక్ రూమ్, పరిసరాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు నిర్దేశిత డైట్ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య, మానసిక స్థితిని నిరంతరం గమనిస్తూ షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బందికి కూడా తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో తరగతి గదులు, వసతి గృహ గదులు, డార్మిటరీలు, టాయిలెట్లు, వంటశాల, డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. బ్రేక్‌ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్‌ను నాణ్యమైన పదార్థాలతో సమయానికి అందించాలని, హెల్త్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలో ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మెనూ బోర్డు ప్రదర్శన, స్టాక్ రిజిస్టర్ అప్డేట్, వంట కోసం ఎల్పీజీ వినియోగం వంటి అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు, టాయిలెట్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. వసతి గృహ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, వార్డెన్ అనూషలపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో విద్య, ఆహార పంపిణీ వంటి అంశాల్లో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ గోవిందరావు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ జూడో టీం

**(కేయూ జై భీమ్ న్యూస్)**



మార్చి 18 వ తేది నుంచి 22 వ తేదిల మధ్య పంజాబ్ లోని, మొహాలి లోని చండీగడ్ యూనివర్సిటీ లో జరుగు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ జూడో (పురుషుల మరియు మహిళల) టీం ను ఎంపిక చేసినట్టు వీరిలో పురుషుల విభాగం లో విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి ఎం.సాయి కిరణ్ నాయక్, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ నుంచి ఎం.ధర్శిత్ నాయక్, మహిళా విభాగం లో వరంగల్ (టీ జి డబ్ల్యూ ర్ డి సి )నుంచి కే.అనుష, డి.బేబీ లః, డి.నక్షత్ర ఉనట్టు, వీరికి మేనేజర్ గా కొత్తగూడెం, (టీ జి డబ్ల్యూ ర్ డి సి )డి.శ్వేతా ఉనట్టు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.

## హజ్ యాత్రికుల కోసం వైద్య పరీక్షలు, ఫిట్‌నెస్ శిబిరం

**వరంగల్‌లో 57 మంది యాత్రికులకు టీకాలు**
**మిగిలిన వారికి రేపు పరీక్షలు**



**వరంగల్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు ఫిట్‌నెస్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నేడు వరంగల్‌లోని ఐఎంఏ హాల్‌లో ఎంజీఎం ఆసుపత్రి నిపుణ వైద్యులచే నిర్వహించబడింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు తెలిపిన వివరాల ప్రకారం, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు మరియు అవసరమైన టీకాలు అందించారు. వరంగల్ జిల్లాలో మొత్తం 64 మంది హజ్ యాత్రికులు ఉండగా, అందులో 57 మంది నేడు శిబిరంలో పాల్గొని వ్యాక్సినేషన్‌కు నమోదు చేసుకున్నారు. మిగిలిన యాత్రికులు రేపు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోనున్నారని అతిథిగా హాజరైన సయ్యద్ షా గులాం అఫ్జల్ బిజ్బాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ప్రకాష్, ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్బాజ్ అహ్మద్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హజ్ సొసైటీ వరంగల్ అధ్యక్షుడు జనాబ్ మహ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ, అడ్వకేట్ షేక్ అబ్దుల్ ఖలీల్, రబ్బాని ఇస్లామియా కాలేజ్ పాత విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, టీకాలు పొందాలని అధికారులు సూచించారు.

## పారిశ్రామిక అభివృద్ధికి వేగం పెంచాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, 18 మార్చి 2026( జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా పారిశ్రామిక ప్రగతిపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు, పారిశ్రామిక అనుమతుల పురోగతిపై జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాలు, అలాగే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి) పోర్టల్‌కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి) పోర్టల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, యువతలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి) పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా - యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ (కోఎడ్యుకేషన్) లో

**(కేయూ జై భీమ్ న్యూస్)**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, నేడు మార్చి 18న విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) లో ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుకూలంగా రూపుదిద్దుకున్నారు. ల్యాబ్‌లోని వ్యవస్థలను సక్రమంగా అమర్చడంతో పాటు, వైరస్‌లను మరియు ఇతర సాంకేతిక సమస్యలను పరిశీలించారు. అవసరమైన సాఫ్ట్‌వేర్‌లను నవీకరించడంతో పాటు, అనవసర ఫైళ్లను తొలగించి సిస్టమ్‌ల వేగం పెరుగుదలకు అవసరమైన చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ విద్యార్థులను అభినందించారు.

## నాగారం--రాంపల్లి కాలనీల్లో దోమల బీభత్సం... ప్రజల ప్రాణాలపై ముప్పు -- ప్రభుత్వం తక్షణమే మేల్కొనాలి




**హైద్రాబాద్, 18 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

సికింద్రాబాద్ పరిధిలోని నాగారం--రాంపల్లి ప్రాంతంలోని సత్యనారాయణ కాలనీ, ఓం సాయి కాలనీల్లో దోమల సమస్య తీవ్ర స్థాయికి చేరుకుని ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. సాయంత్రం అయ్యే సరికి దోమల దాడి ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్ల బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాత్రివేళల్లో నిద్రపోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో పలుచోట్ల నిల్వ నీరు నిలిచిపోవడం, డ్రైనేజీలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు దోమల విపరీత పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారాయి. అయితే గత కొంతకాలంగా జీహెచ్ఎంసీ అధికారులు ఫాగింగ్, యాంటీ లార్వల్ మందుల పిచికారీ వంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. "మా సమస్యలను పట్టించుకునే వారు ఎవరూ లేరు... ప్రాణాలు పోయాక స్పందిస్తారా?" అంటూ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి కొనసాగితే డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు జ్వరాలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఇది పెద్ద స్థాయి ఆరోగ్య సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులపై స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ సమస్యపై స్పందించకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాలనీ ప్రజలు వెంటనే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి డ్రైనేజీలను శుభ్రం చేయడం, నిల్వ నీటిని తొలగించడం, క్రమం తప్పకుండా ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం, చెత్తను సమయానికి తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అలాగే ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరగా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే ప్రజల ఆగ్రహం మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలకు దిగేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాల కంటే అధికారుల నిర్లక్ష్యం పెద్దదా? అనే ప్రశ్నకు ప్రభుత్వం ఇప్పటికైనా సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.

# ఉగాదికి ఊడుద్దాం



### జయగిరి గ్రామంలో శుభ్రతకు శంకుస్థాపన... ఆదర్శంగా నిలిచే ప్రయత్నం గ్రామ సర్పంచ్ తాళ్లపెళ్లి వెంకటేశ్వర్లు పిలుపు

**హసన్‌పర్తి, మార్చి 18, 2026 (జై భీమ్ న్యూస్)**

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో "ఉగాదికి ఊడుద్దాం -- ఊరంతా శుభ్రం చేద్దాం" అనే మహా శుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ తాళ్లపెళ్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణకు శుభ్రతే మూలమని స్పష్టం చేశారు. ఈ నెల 19న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉగాది పండుగను కేవలం ఇంటి పండుగగా కాకుండా, గ్రామ పండుగగా మార్చుకునే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. "ప్రతి ఇంట్లో పండుగకు ముందు శుభ్రం చేసుకుంటాం. అదే విధంగా మన గ్రామాన్నీ శుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దుకోవాలి. 'మన ఊరు కూడా మన ఇల్లు' అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలి" అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చెత్త కుప్పలను తొలగించడం, కాలువలను శుభ్రపరచడం, నిల్వ నీటిని తొలగించడం, దుమ్ము--ధూళి తగ్గించడం, చెట్లు--మొక్కలు నాటడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామం పరిశుభ్రంగా మారి, ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. "ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు ఒక్క గంట సమయం కేటాయిస్తే జయగిరి గ్రామం పూర్తిగా మారిపోతుంది. 'నా ఊరు నా గౌరవం -- శుభ్రంగా ఉంచడం నా బాధ్యత' అనే నినాదంతో అందరూ ముందుకు రావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు, పరిశుద్ధ కార్మికులు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, వ్యాపారులు, రైతులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహా గ్రామంలోని ప్రతి వర్గం ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గ్రామంలో శుభ్రతతో పాటు ఐక్యత కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సాధారణ కార్యక్రమంగా కాకుండా గ్రామ పండుగలా నిర్వహించాలని, ఇళ్ల ముందు రంగోళ్లు వేసినట్లే వీధులను శుభ్రపరచి పచ్చదనంతో అలంకరించాలని సూచించారు. ఉగాదిని నిజమైన నూతన ఆరంభంగా మార్చుకునే అవకాశంగా ఈ శుభ్రత కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జయగిరి గ్రామంలో చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, "ఊడుద్దాం ఊరంతా... నూతన సంవత్సరాన్ని నూతనంగా ప్రారంభిద్దాం" అని సర్పంచ్ తాళ్లపెళ్లి వెంకటేశ్వర్లు అన్నారు.







## జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళమెత్తిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

### తక్షణ పరిష్కారానికి డిమాండ్

**హైద్రాబాద్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు గళమెత్తారు. జర్నలిస్టుల వృత్తి జీవితం ఎంత క్లిష్టంగా మారిందో, వారి రోజువారీ పోరాటం ఎంత కఠినంగా ఉందో కండ్లకు కట్టినట్లు సభకు వివరించారు. సమాజానికి అద్దం పట్టే జర్నలిస్టుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు నాలుగో స్థంభంగా కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే అదే సమయంలో వారికి సరైన భద్రత, వేతనాలు, సంక్షేమం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విలేకరులు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జర్నలిస్టులు చాలా సందర్భాల్లో ప్రాణాపాయ పరిస్థితుల్లో కూడా వార్తల కోసం పనిచేస్తున్నారని, కానీ వారికి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా వంటి కనీస భద్రతా సదుపాయాలు కూడా లేవని విమర్శించారు. ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పరిస్థితి మారాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు గృహ స్థలాలు కేటాయించడం, ఆరోగ్య మరియు ప్రమాద బీమా సదుపాయాలు కల్పించడం, వేతనాలపై స్పష్టమైన విధానం రూపొందించడం, అక్రిడిటేషన్ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయడం వంటి కీలక డిమాండ్లను ఆయన ప్రస్తావించారు. అదనంగా, జర్నలిస్టుల పిల్లలకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు అందించాలని కూడా సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందించి, వారి జీవితాల్లో స్థిరత్వం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత వర్గమని, వారి భద్రత మరియు సంక్షేమం ప్రభుత్వం ప్రధానంగా పరిగణించాల్సిన అంశమని ఎమ్మెల్సీ రవీందర్ రావు స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ చౌహత్ బాజ్ పాయి

**హన్మకొండ, మార్చి 18 (జై భీమ్ న్యూస్)**



పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ చౌహత్ బాజ్ పాయి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉండి, కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది పలికే శుభసందర్భమని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు నిండాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉగాది పండుగను ఆనందంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు.

## ఉగాది సందర్భంగా భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు ప్రారంభం - ఘనంగా ఏర్పాట్లు





**వరంగల్, 18 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరాభవ నామ సంవత్సరం ఉగాది (యుగాది) పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 19న నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలు, ఉత్సవానుజ్ఞ ప్రార్థనల అనంతరం అమ్మవారి అనుగ్రహ సూచనతో అభిషేకాలు జరగనున్నాయి. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. తదుపరి అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహించబడుతుంది. సాయంత్రం ఆలయ ఆస్థాన సిద్ధాంతి అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించబడనుంది. ఇదిలా ఉండగా, ఉగాది వేడుకల సందర్భంగా ఈ రోజు 'బ్యాండ్ మేళం' సినిమా యూనిట్ ఆలయాన్ని సందర్శించింది. హీరో రోషన్, హీరోయిన్ శ్రీదేవి, రచయిత-నిర్మాత కోన వెంకట్, దర్శకుడు సతీష్‌లకు ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ నెల 26న విడుదల కానున్న తమ సినిమా విజయవంతం కావాలని ప్రార్థించారు. అలాగే ఉగాది సందర్భంగా తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో మట్టితో తయారుచేసిన కొత్త కుండలను ఆలయానికి సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అవునూరి రాంమూర్తి ప్రజాపతి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, ప్రభాకర్ ప్రజాపతి, అవునూరి సంతోష్, ఉరుసు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రామల సునీత మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలి రావచ్చని, అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత లభిస్తుందని మాజీ ఎంపిటిసి బీరం మౌనిక దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో రాబోయే రెండు రోజుల్లో జరిగే రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి సేమియా చెక్కర పాలు బాదాం కిస్మిస్,ఖర్జురా సంబందించిన సరుకులు (సుమారు 25000/- ల వస్తువులు) అందించి ముస్లిం కుటుంబాలన్నింటికి అందించి అడ్వాన్స్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక చికిత్స

### 67 ఏళ్ల మహిళ పక్షవాతం నుండి రక్షించబడింది



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని వైట్‌ఫీల్డ్ మెడికవర్ ఆసుపత్రిలో 67 ఏళ్ల మహిళకు తీవ్రమైన పక్షవాతం రాకుండా విజయవంతంగా నివారించారు. ఆ రోగికి వారం రోజులుగా తల తిరగడం, కుడి వైపు బలహీనత, మాట తడబడటం వంటి లక్షణాలు పదేపదే కనిపించాయి. ఈ లక్షణాలు కొన్ని నిమిషాల పాటు మాత్రమే ఉన్నప్పటికీ, అవి పదేపదే రావడం భవిష్యత్తులో రాబోయే తీవ్రమైన సమస్యకు సంకేతం గా తెలిసింది. ఆ రోగి అప్పటికే డ్యూయల్ యాంటీప్లేట్‌లెట్ థెరపీ తీసుకుంటున్నారు, అయినా సమస్యలు కొనసాగాయి. ఎంఆర్ఐ స్కాన్‌లో వెంటనే పక్షవాతానికి సంబంధించిన సంకేతాలు కనిపించనప్పటికీ, సిటి యాంజియోగ్రఫీ స్కాన్‌లో బేసిలార్ ఆర్టరీలో సుమారు 95శాతం మరియు లెఫ్ట్ సబ్‌క్లేవియన్ ఆర్టరీలో సుమారు 90శాతం తీవ్రమైన సమస్యలు ఉన్నట్లు తేలింది. పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ బృందం సహకారంతో రోగికి వెంటనే జనరల్ అనస్థీషియా ఇచ్చి ఎండోవాస్కులర్ స్టెంటింగ్ చికిత్స అందించారు. చికిత్స తర్వాత, మెదడుకు రక్త ప్రసరణ సాధారణ స్థితికి వచ్చింది మరియు టిఐఎ లక్షణాలు మళ్లీ కనిపించలేదు. చికిత్స అనంతరం రక్తపోటులో హెచ్చుతగ్గులు కనిపించగా, దానిని ఐవీ మరియు నోటి ద్వారా తీసుకునే మందులతో నియంత్రించారు. రోగి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది మరియు తదుపరి చికిత్స సూచనలతో ఆమెను డిశ్చార్జ్ చేశారు. డాక్టర్ సురభి చతుర్వేది మాట్లాడుతూ: "టీఐఏను అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. మొదటి 24--48 గంటలు అత్యంత ప్రమాదకరమైనవి. సరైన కారణాన్ని గుర్తించి, సకాలంలో చికిత్స అందిస్తే, తీవ్రమైన స్ట్రోక్‌ను నివారించవచ్చు." అని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో కర్ణాటక ప్రాంతీయ డైరెక్టర్ సిద్ధారెడ్డి, ఆసుపత్రి చీఫ్ కృష్ణమూర్తి, న్యూరాలజిస్ట్ డాక్టర్ సురభి చతుర్వేది, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రాజా సెల్వరాజన్, ఈఆర్ చీఫ్ డాక్టర్ కుశాల్, ఐసీయూ చీఫ్ డాక్టర్ నిత్యా అచయ్య, అనస్థీటిస్ట్ డాక్టర్ మోనికా గుప్తా మరియు రోగి పాల్గొన్నారు.

## అవుట్ రీచ్ ప్రోగ్రాంలో పాల్గొన్న కంప్యూటర్ సైన్సు విద్యార్థులు

### అబినందించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**(కేయూ జై భీమ్ న్యూస్)**



అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచిన స్టూడెంట్ అవుట్ రీచ్ ప్రోగ్రాం" కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్సు విభాగం కు చెందినా ఐదుగురు విద్యార్థులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మిత్తకోల సన్నీ, రాచర్ల శృతి, తేజశ్రీ, సాత్విక, ములుగు జిల్లా లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (గర్ల్స్) లో మార్చి 16, 17 తేదీలలో నిర్వహించిన "స్టూడెంట్ అవుట్ రీచ్ ప్రోగ్రాం" విజయవంతంగా పూర్తిచేసారు, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు విద్యా అభ్యాసంలో మార్గదర్శనం చేయడం, సహాయక బోధన అందించడం, అలాగే పైథాన్ ప్రోగ్రామింగ్‌లో ప్రాయోగిక శిక్షణ ఇవ్వడం. ఈ సందర్భంగా పీజీ విద్యార్థులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించి, ముఖ్య కాన్సెప్ట్స్‌ను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. దీంతో విద్యార్థులలో ఆసక్తి పెంపొందేలా ఇంటరాక్టివ్, ప్రభావవంతమైన అధ్యయన వాతావరణాన్ని సృష్టించారు. దీనితో పాటు పీజీ విద్యార్థులు తమ అకాడమిక్ అనుభవాలను పంచుకొని, ఉన్నత విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పీజీ చదువులు, పరిశోధన అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టతతో ముందుకు సాగేందుకు ప్రేరణ పొందారు. కార్యక్రమంలో పాల్గొన్న పీజీ విద్యార్థుల అంకితభావం, కృషిని అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, కంప్యూటర్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి.రమ, డాక్టర్ మంజుల, డాక్టర్ డి. రమేష్, డాక్టర్ సలోని ఫాతిమా, డాక్టర్ నీలిమ లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా తమ సాంకేతిక నైపుణ్యాలు పెంపొందడంతో పాటు, బోధనలో విలువైన అనుభవాన్ని పొందినట్లు విద్యార్థులు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగంపై పోలీసుల కఠిన చర్యలు

**సుబేదారి పరిధిలో ఆకస్మిక దాడులు, సిలిండర్ల స్వాధీనం, కేసుల నమోదు**

**హన్మకొండ, మార్చి 18, 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో హనుమకొండ పోలీస్ శాఖ అప్రమత్తమై సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించింది. ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ చర్యల్లో భాగంగా హనుమకొండ ఏసీపీ నర్సింగారావు ఆధ్వర్యంలో, సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం బుధవారం సాయంత్రం పలు హోటళ్లు, దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. ముందస్తు సమాచారంతో చేపట్టిన ఈ తనిఖీల్లో కొన్ని వ్యాపారులు గృహ వినియోగానికి మాత్రమే ఉద్దేశించిన సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లను తమ వ్యాపార కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా ఉన్న సిలిండర్లను పరిశీలించిన పోలీసులు, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారస్తుల వద్ద ఉన్న సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తూ కేసులు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను జిల్లా సివిల్ సప్లై అధికారి (డీసీఎస్ఓ) వాజిద్‌కు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ వాజిద్ మాట్లాడుతూ, ప్రభుత్వం గృహ వినియోగదారులకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు నిజమైన లబ్ధిదారులకు నష్టం కలిగించడంతో పాటు ప్రభుత్వ విధానాలను దుర్వినియోగం చేయడమేనని అన్నారు. హన్మకొండ ఏసీపీ నర్సింగారావు మాట్లాడుతూ సబ్సిడీ సిలిండర్ల అక్రమ వినియోగంపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు మరియు వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచిస్తూ, ఎక్కడైనా సబ్సిడీ సిలిండర్ల అక్రమ వినియోగం గమనించిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక దాడులు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

## ర్యాగింగ్ మూలంగానే శ్రీవిద్య అనే విద్యార్థినీ ఆత్మహత్య పాల్పడిందన్నారు

**ఆరేగంటి నాగరాజు గౌడ్ విద్యార్థి జేఏసీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్**





**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ పక్షాన మధిర నియోజకవర్గంలో ఉన్నటువంటి బనిగండ్లపాడు గ్రామం ఎర్రుపాలెం మండలం చేరుకొని శ్రీవిద్య అనే విద్యార్థిని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని నింపిన తదనంతరం నాగరాజు మాట్లాడుతూ శ్రీవిద్య సూసైడ్ చేసుకోవడానికి కారణం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పైన చేసినటువంటి ర్యాగింగ్ ఏ కారణం అని ఆ ర్యాగింగ్ చేసినటువంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీలో ర్యాగింగ్ జరుగుతున్నప్పటికీ కూడా కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ హాస్టల్ కేర్ టేకర్ జాయింట్ డైరెక్టర్స్ ఏం చేస్తా ఉన్నారు అని చెప్పి మండిపడ్డారు ఇప్పటికైనా కాకతీయ యూనివర్సిటీ అధికారులు మేల్కొని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను వేధించకుండా అవగాహన తరగతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించే విధంగా కాకతీయ యూనివర్సిటీ వీసీ చర్యలు చేపట్టాలన్నారు శ్రీవిద్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్గ్రేసీ ప్రకటించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే ఈ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా విద్యారంగానికి 15% నిధులను కేటాయించి కాకతీయ యూనివర్సిటీలో ఇబ్బందిపడుతున్నటువంటి విద్యార్థులకు హాస్టల్ వసతులను కల్పించి హాస్టల్ నిర్మాణాలను చేపట్టితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని హాస్టల్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సరిపడా లేనందున ఎక్కువ మంది విద్యార్థులు ఒకే రూమ్ లో ఉండడం వలన ఇలాంటి సంఘటనలో జరుగుతున్నాయని ఈ సంఘటనలు పురావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు ఈ జిల్లా ఇంచార్జి మంత్రి అయినటువంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని నింపాలన్నారు ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు నిరంతరంగా పోరాడుతామని ఆ కుటుంబానికి న్యాయం చేయకపోతే మాత్రం పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ,కాకతీయ యూనివర్సిటీ అధికారులకి హెచ్చరించారు విద్యార్థి జేఏసీ నాయకులు మాచర్ల శరత్ గౌడ్ ,కొర్ర రాజ్ కుమార్, మూచర్ల శ్రీధర్,శంకర్, రవి , రమేష్, శ్రీకాంత్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పీడీసీఎల్ సీఎండీకి మాజీ ఎమ్మెల్యేల వినతి

**వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌పై విధించిన రూ.73,745 అపరాధ రుసుము రద్దు చేయాలని విజ్ఞప్తి**

**హన్మకొండ, మార్చి 18, 2026 (జై భీమ్ న్యూస్)**



హన్మకొండ-హంటర్ రోడ్‌లోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సంబంధించిన భవనంపై విద్యుత్ శాఖ అధికారులు విధించిన అపరాధ రుసుమును రద్దు చేయాలని మాజీ ప్రజాప్రతినిధులు ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్‌కు విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు, వరంగల్ మాజీ మేయర్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ట్రస్ట్ బోర్డు ముఖ్య సలహాదారులు, సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం కలిసి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఈ మేరకు అభ్యర్థించారు. గత పది సంవత్సరాలుగా చేనేత కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో బీసీ నేత విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్న హాస్టల్‌ను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ భవనానికి సంబంధించిన విద్యుత్ బిల్లులను ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ అధికారులు రూ.73,745 అపరాధ రుసుము విధించారని పేర్కొన్నారు. దాతల సహాయంతో నడుస్తున్న ఈ హాస్టల్ ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో ఈ జరిమానా 'మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా' మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల విద్యుత్ శాఖ విధించిన ఈ అపరాధ రుసుమును వెంటనే రద్దు చేసి సంస్థకు ఉపశమనం కల్పించాలని వారు కోరారు. ఇదిలా ఉండగా, మాజీ ఎమ్మెల్యేల విజ్ఞాపనపై ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## శ్రీరాములపల్లె 9వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**ఉపసర్పంచ్ గుర్రం దిలీప్ హామీ నెరవేర్చిన చర్య**

**కమలాపూర్, 18 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**



శ్రీరాములపల్లె గ్రామంలోని 9వ వార్డులో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు సమస్యకు పరిష్కారం దొరికింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గ్రామ ఉపసర్పంచ్ గుర్రం దిలీప్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ చర్యతో స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు ఆ వార్డులో సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్లు బురదగా మారి, నీరు నిల్వ ఉండడం వల్ల రాకపోకలు దాదాపు అసాధ్యంగా మారేవి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే కార్మికులు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరాల్సిన రోగులు తీవ్ర కష్టాలు పడటం నిత్యకృత్యంగా మారింది. అదనంగా దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమయ్యాయి. ఈ సమస్యపై పలుమార్లు స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేశారు. దీనిపై స్పందించిన ఉపసర్పంచ్ గుర్రం దిలీప్ 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పనులు ప్రారంభించారు. నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ, వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఉపసర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ, పనులు త్వరగా పూర్తి చేసి అందరికీ సౌకర్యవంతమైన రహదారి అందించాలని కోరుతున్నారు. సీసీ రోడ్డు పూర్తయిన తర్వాత 9వ వార్డులో రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉపసర్పంచ్ గుర్రం దిలీప్ తీసుకున్న ఈ చర్య గ్రామాభివృద్ధికి మరో ముందడుగుగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## పింగిళి కళాశాల అభివృద్ధిలో సిఎస్ఆర్ దాత

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ( అటానమస్ ) హన్మకొండలో బుధవారం రోజున కార్పోరేట్ సోషల్ రెసాన్సిబిలిటీలో భాగంగా కమిటీ కన్వీనర్ డా. డి. రామకృష్ణా రెడ్డి, మెంబర్లు చేసిన కృషి ఫలితంగా ఎస్ ఆర్ మెడికల్ ఏజెన్సీకి చెందిన గాయెబు రాజేందర్ రెడ్డి లక్షా ఐదు వేల రూపాయల విలువ కలిగిన మల్టీ విటమిన్ సిరప్ లు, ఆకలికి ఎంజైమ్ టానిక్ లు, రక్త హీనతకు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు మొదలైన విద్యార్థులకు ఉపయోగపడే మెడిసిన్స్ కళాశాల ప్రిన్సిపల్ కు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ కు అంద జేశారు. ప్రిన్సిపల్ లెఫ్టినెంట్, ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ ఆర్) లో భాగంగా దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అనారోగ్యం బారిన పడకుండా వారు ఉత్సాహంగా చదువుకునే విధంగా జి. రాజేందర్ రెడ్డి మందులను అందించడం అభినందనీయమని తెలిపి, వారిని సన్మానించారు. సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేరు, ప్రతిష్ట కలిగిన కళాశాలలో విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని అన్నారు. సి ఎస్ ఆర్ కమిటీ కన్వీనర్ డా. డి. రామకృష్ణా రెడ్డిని, కమిటీ మెంబర్లు సామ్యూల్ ప్రవీణ్, డా. జి. రేణుక, డా. పద్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. సుభాషిణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఎస్. మధు, లఖాన్ సింగ్, ఎన్సిసి ఆఫీసర్ సువర్ణ, రాజేశ్వరి, సునీత తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## పింగిళి డిగ్రీ కళాశాలలో ఉగాది వేడుకలు






**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో ఈ రోజు తెలుగు విభాగం మరియు సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ అని మన సంస్కృతీ సంప్రదాయాలకు ఇది అద్దం పడుతుందని అన్నారు.కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్.మధు మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సరం సమస్త శుభాలను కలిగించాలని కోరుకుంటూ ఉగాది కవితను వినిపించి ఉగాది విశిష్టతను వివరించారు. తెలుగు విభాగ అధ్యాపకురాలు సంస్కృతిక విభాగం సమన్వయ కర్త డా.ఆర్. లక్ష్మీ కాంతం ఉగాది ప్రాధాన్యతను తెలియజేశారు. తెలుగు అధ్యాపురాలు రత్నమాల ఉగాది కవితను శ్రావ్యంగా వినిపించారు . కళాశాల విద్యార్థులు దివ్య,విజయలక్ష్మి ఉగాది కవితలు వినిపించి బహుమతులు పొందారు. తదనంతరం షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని అందరూ ఆనందంగా సేవించారు. అందరూ ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐ క్యూ ఏ సీ కో ఆర్డినేటర్ డా.సురేష్ బాబు,తెలుగు అధ్యాపకులు ప్రొ .సునీత, వివిధ విభాగాల అధిపతులు పి.డి.సుజాత, రాజేశ్వరి,మమత,రామకృష్ణారెడ్డి,శ్రీనివాస్,పద్మ, సామ్యూల్ ప్రవీణ్ కుమార్,లకన్ సింగ్,సువర్ణ,రాంరెడ్డి,రాజిరెడ్డి,రామేష్ కుమార్,సునీత, జ్యోతిర్మయి,ప్రశాంతి, ఉదయ శ్రీ,జ్యోతి, కవిత భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పోలీస్ కమిషనర్

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గారు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త ఆరంభాలకు నాంది పలికే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. యువత మంచి మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.

# అనాదికాలంగా అగ్రవర్ణాలదే ఆధిపత్యం






శాసిస్తుంటే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాళ్లను వ్యాపారాల కోసం వాడుకుంటూ తెలంగాణ అభివృద్ధిలో పాలి భాగస్తులవుతున్నారంటూ కితావిస్తుండడం తెలుగు ప్రజలను తెలుగు రాష్ట్రాలను ఇతర రాష్ట్రాల అగ్రవర్ణాలకు ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులకు తాకట్టు పెడుతున్నట్లుగా ఉందన్నారు.అగ్రవర్ణాల ఆస్తులు ఆకాశమంత ఎదుగుతుండగా పేదోనికి ఆహారం దొరకడమే పెద్ద భారంగా మారిపోతుందన్నారు.దేశంలో ధనికులంతా ఒక్కటై ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటూ చాటుమాటున రాజ్యాంగాన్ని రాజ్యాంగ మూలాలను దెబ్బకొడుతుండగా బహుజనులు కొంతమంది వాళ్ళ స్వార్థాల కోసం అగ్రవర్ణాల కాడ గుమస్తగిరిగా పనిచేస్తూ బహుజనుల ఆత్మగౌరవాన్ని అగ్రవర్ణాలకు తాకట్టు పెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.దేశవ్యాప్తంగా 85 శాతం కలిగిన బహుజనులు ఏ ఒక్క రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని సాధించలేకపోవడం ఎంతటి ఘోరమో దేశ ప్రజలు ఇంకా అర్థం చేసుకోకపోవడం తీవ్రమైన విడ్డూరంగా ఉందన్నారు. ముంచి వేయబడుతున్న బహుజనులను చూసి అగ్రవర్ణాలు అవహేళనగా పరిగణిస్తున్న సందర్భంలో పేదవాళ్లు అగ్రవర్ణాల ఇండ్లలో కూలి నాలి చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని మనోవేదన చెందారు.79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పేదవాడు చదువుకోవడానికి వీలులేని విధంగా దేశ రాజకీయాలు మారిపోతున్నాయని ఇంచుమించు ప్రస్తుతం భారత దేశంలో బ్రిటీష్ రాజాకారు లాంటి పాలనను తెలియకుండానే అనుభవిస్తున్నామని నాటికి నేటికి పెద్దగా తేడా ఏం లేదని పురాతనంలో దళితులకు గోషికట్టేవారని ప్రస్తుతం బహుజనులకు గోసీలు కడుతూ అగ్రవర్ణాలు బహుజనల జీవితాలను బుగ్గిపాలు చేస్తుండడమే కాకుండా నవ్వుల పాలు చేస్తూ ఆటలాడుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఎవరికి పుట్టిన జాతో ఎక్కడ పుట్టిన మతమో ఎవ్వని చేతిలో ఇరుక్కున్న రాజకీయమో తెలియదు గాని బలిసినోళ్లంతా ఒకటైపోయి పేదల జీవితాల పొట్టను కొడుతున్నారని తీవ్రంగా వేదనపడ్డారు.అన్ని రాష్ట్రాల్లో బహుజనుల పరిస్థితి రాజకీయపరంగా గాని వ్యాపార పరంగా గాని ఆర్థికపరంగా గాని సినిమా రంగంలో రాణించడం పరంగా గాని అగ్రవర్ణాలను అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అది కాస్త పైశాచిక పిచ్చిగా మారిపోయి పెరుగుతూనే ఉంది తప్ప బహుజనులు ఏ రాష్ట్రంలో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయలేకపోతున్నారని తీవ్రంగా మనోవేదన చెందారు.ఏ రాష్ట్రంలోనైతే బహుజనులకు రాజ్యాంగానికి సంబంధించిన స్వతంత్ర ఫలాలు చేతికందుతాయో ఆ రాష్ట్రంలో అగ్రవర్ణాల ఆధిపత్యం తగ్గిపోయి బహుజనులు రాజ్యాధికారానికి చేరుకోవడం తధ్యమన్నారు.బహుజనుల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం ఒక్కటే తధ్యమని భారత రాజ్యాంగం గుర్తు చేసిన విధంగా బహుజనుల్లో ఎదిగిన ప్రతి ఒక్కరు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుండడమే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యాధికారం కోసం అన్ని విధాలుగా సహాయపడుతూ ముందుకు రావాలని సూచించారు.పేదోడు పోయి ఉన్నోడి చేతిలో చేరగా ఉన్నోడు కూడా ఉన్నోడి చేతిలోనే చేరే విధంగా బహుజనుల బతుకులు మారిపోతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు. ఏ రాష్ట్రంలో చూసిన ప్రభుత్వ అధికారులు అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయి గులాంగిరి చాకిరికి అలవాటు పడుతున్నారు తప్ప అధికారుల్లో కూడా ఎక్కువ శాతం బహుజనులే ఉన్నారని సంగతిని మరిచిపోయి అగ్రవర్ణాలకు చేతులు జోడించి దండం పెడుతూ జపం చేస్తున్నారని అదంతా కేవలం అధికార పదంలో చూడముచ్చటైన పోస్టింగ్ ల కోసం ఒకేక్కతే అక్రమంగా సంపాదించుకుంటున్న ఆస్తులు కాపాడుకోవడం కోసం మరొక ఎత్తుగా భావించాల్సి ఉందన్నారు.దేశవ్యాప్తంగా అగ్రవర్ణాలు సంపాదించుకుంటున్న వేలకోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలు ఎక్కడ దాస్తున్నారో ఎటుపోతున్నాయో ఎవరికి న్యాయం చేస్తున్నారు తెలియదు గాని దేశ రాజకీయాలను పైసకు ముడిపెట్టి సాధించే స్థాయికి నెట్టుకొస్తున్నది మాత్రం ముమ్మాటికి అగ్రవర్ణాలేనని హెచ్చరించారు.ఇప్పటికైనా బహుజనులు ఐక్యమత్యాన్ని చాటుకోలేకపోతే శాశ్వత కాలం బానిస బతుకులకు తలొగ్గాల్సిందేనని అలాంటి బతుకులు బతుకులు కన్నా దేశం విడిచి పారిపోవడం మంచిదని గుర్తు చేశారు.130 కోట్ల మంది బహుజనుల పిడికిలి ఒకటైతే రాజ్యాధికారం ఎందుకు రాదంటూ గుర్తు చేశారు.పార్టీల జెండాలను పక్కనపెట్టి రాజకీయాలను పక్కనపెట్టి ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ రాజకీయాలకు అతీతంగా బహుజనులు ఏకమైనప్పుడే బహుజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు తలొగ్గుతాయని లేదంటే బహుజనులపై రాజ్యాధిపత్యాన్ని శాశ్వతంగా కొనసాగించుకుంటూ వేలకోట్లకు లక్షల కోట్లకు ఆస్తులు సంపాదించుకుంటూ అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని కలకాలం కొనసాగిస్తూనే ఉంటారని తీవ్రంగా హెచ్చరించారు.మట్టుకైతే భారతదేశం రాజకీయానికి సంబంధించిన, మతానికి సంబంధించిన వ్యాపారానికి సంబంధించిన, ప్రజలకు సంబంధించిన విషయాలలో ఎటు తేల్చుకోలేని పరిస్థితులలో దేశ ప్రజలు ఉన్నారని అన్ని రాష్ట్రాల సీఎంలు ప్రధానమంత్రి మోడీకి గులాంగిరి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.మతం అన్నం పెట్టదు జాతి అభివృద్ధి చెందనివ్వదు అనేది ఎంత నిజమో భారతదేశం లౌకిక వాదాన్ని బలపరచడం కోసం దేశ పౌరులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఒకవైపు అగ్రవర్ణాలు దురహంకారపు ఆధిపత్యంతో ముందుకు సాగుతుంటే మనోళ్లే వాళ్లకు సహాయర్థంగా రక్షణార్థంగా నిలుచుంటున్నారని బాధపడ్డారు.

**10 శాతం జనాభాలేని కులాలు రాజ్యమేలుతున్న తెలుగు రాష్ట్రాలు..**

అగ్రవర్ణాల ఊబిలో తెలంగాణ.

ఆంధ్ర రాష్ట్రాన్ని ఆగం చేస్తున్న అగ్రవర్ణాలు.

సినిమా హీరోలు

అక్కినేని నాగేశ్వరరావు - కమ్మ
కృష్ణ - కమ్మ
చిరంజీవి - కాపు
పవన్ కళ్యాణ్- కాపు
మురళీ మోహన్ - కమ్మ
మోహన్బాబు - కమ్మ
బాలకృష్ణ కమ్మ
నాగార్జున- కమ్మ
వెంకటేష్- కమ్మ
జగపతిబాబు - కమ్మ
మహేష్బాబు - కమ్మ
ఎన్టీఆర్ - కమ్మ

**ప్రొడ్యూసర్స్**

డి. రామానాయుడు - కమ్మ
ఎ. వెంకట్ - కమ్మ
దాసరి నారాయణరావు కాపు
కె. అశ్వినీదత్ - కమ్మ
జి. కృష్ణ- కమ్మ
రామోజీరావు- కమ్మ.
ఎం.ఎస్.రాజు - రాజు
దోరస్వామి రాజు
కోదండరామిరెడ్డి - రెడ్డి
ఎం.ఎస్.రెడ్డి - రెడ్డి

**ఫిల్మ్ స్టూడియోలు**

రామోజీ ఫిల్మ్ సిటీ - కమ్మ
రామానాయుడు స్టూడియో కమ్మ
కమ్మ పద్మాలయ స్టూడియో
రామకృష్ణ స్టూడియో - కమ్మ
అన్నపూర్ణ స్టూడియో - కమ్మ
శబ్దాలయ స్టూడియో - రెడ్డి

**కార్పోరేట్ హాస్పిటల్స్**

అపోలో - రెడ్డి
యశోధ- పలమ
కామినేని కమ్మ
ఓవైసి - ముస్లిం
కిమ్స్ - కమ్మ
ఉషా ముళ్లపూడి - కమ్మ
మహవీర్ సొసైటీ - రెడ్డి
ఏసీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ-రెడ్డి
ఇమేజ్ హాస్పిటల్స్ - కమ్మ

**ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్**

నారాయణ ఇనిస్టిట్యూట్ కాపు
శ్రీచైతన్య - కమ్మ
వికాస్ కమ్మ
విజ్ఞాన్ - కమ్మ
మల్లారెడ్డి ఇనిస్టిట్యూషన్స్ రెడ్డి
డెక్కన్ - ముస్లిం
షాదాన్ ముస్లిం
గీతం ఇనిస్టిట్యూషన్స్ - కమ్మ
నలంద - కమ్మ
గౌతమ్ - కమ్మ
భాష్యం కమ్మ
సిద్దార్ధ - కమ్మ

**న్యూస్ పేపర్స్**

ఈనాడు - కమ్మ
వార్త - వైశ్య
ఆంధ్రజ్యోతి - కమ్మ
ఆంధ్రప్రభ - వైశ్య
ఆంధ్రభూమి - రెడ్డి
నమస్తే తెలంగాణ - వెలను
మన తెలంగాణ - రెడ్డి
సూర్య -పోలినాటి వెలమ
నవ తెలంగాణ - కమ్మ
డెక్కన్ క్రానికల్ - కమ్మ
హిందూ బ్రాహ్మణ్
టైమ్స్ ఆఫ్ ఇండియా - మార్వాడి
ఇండియన్ ఎక్స్ప్రెస్ - మార్వాడి
సియాసత్ ముస్లిం
మున్సిఫ్ ముస్లిం
ఏతేమాద్ ముస్లిం

**టి.వి. ఛానల్స్**

ఈ టీవి - కమ్మ
జెమిని - కమ్మ
ఎన్.టి.వి. - కమ్మ
ఏ.టి.వి. - కమ్మ
సాక్షి టి.వి. - రెడ్డి
ఎ.బి.ఎన్. - కమ్మ
మహా టి.వి. - కమ్మ
టి.వి. 5 - కమ్మ
సి.వి.ఆర్.న్యూస్- కమ్మ
టి. న్యూస్ - వెలమ
హెచ్.ఎం.టి.వి. - వెలము
మా టి.వి. - రాజు/కాపు/కమ్మ
ఇన్ కేబుల్ - కమ్మ

**పొలిటికల్ పార్టీలు నాయకత్వం**

కాంగ్రెస్. రెడ్డి
టి.డి.పి. - కమ్మ
టి.ఆర్.ఎస్. - వెలను
సి.పి.యం. - కమ్మ
సి.పి.ఐ. - రెడ్డి
బి.జె.పి. - కమ్మ / బి.సి.
వైఎస్.ఆర్.సి.పి. - రెడ్డి
లోక్సత్తా - కమ్మ
జనసేన - కావు ...

**చూడండి అన్ని రంగాలలో**

అగ్రవర్గాల వారి ఆధిపత్యం ఎలా కొనసాగు తోంది. కానీ మెజార్టీ ప్రజలైన బిసి,ఎస్సి,ఎస్టి మైనార్టీలు మనం బాధితులుగా, పీడితులు, పాలితు లుగా మిగిలిపోతున్నాం.. కారణం 85 శాతం ఉన్న బహుజనులారా పొలిటికల్ పవర్ను భారతదేశంలో ఉండే యావత్ ప్రజానీకానికి బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన సమానామైన హక్కు ఓటు హక్కు, బిసి, ఎస్సీ, ఎస్.టి,మైనార్టీ లు తమ ఓటు హక్కును అగ్రవర్ణాల వారికి అమ్ముకోవడం విధి.అగ్రవర్ణాలకు ఊడిగం చేసే ఊబిలో నుండి బహుజనులు బయటకు రావాలని అలాంటప్పుడే బహుజనుల రాజ్యాధికారాన్ని సాధించుకోగలుగుతామని గుర్తు చేశారు.

## "డాక్టర్ బరిగెల శివ తపన"



బరిగెల శివ నిరంతరం వెలిగే
తపనగా మారిన అగ్ని
కిరణం...
చీకట్లు చుట్టుముట్టినా
తన వెలుగు తగ్గని దీక్ష...
పడిపోవడం తెలిసిన అడుగే
మళ్ళీ లేచే శక్తిని
సృష్టిస్తుంది...
గాయాలు గుండెల్లో మండినా
అవి గెలుపు అగ్నిగా మారే
జ్వాలలు...
నిశ్శబ్దంలో తపించే శక్తి
పిడుగులా విరుచుకుపడే
క్షణం కోసం వేచి ఉంటుంది...
కాలం కత్తిలా కోసినా
ఆత్మవిశ్వాసం రక్తంగా
కారదు...
వెలుగై నిలవడం సులభం
కాదు...
కాలి కాలి దీపమై వెలగాలి...
శివునిలా బాధలను మోస్తూ
సంహారంలోనూ శాంతిని
కనుగొనాలి...
ఇది సాధారణ జీవితం
కాదు...
ఇది నిరంతర యుద్ధం...
ఓటమి కోసం కాదు...
అంతులేని గెలుపు కోసం
సాగిన పోరాటం...
ఎందుకంటే...
మనలో వెలిగేది ఒక జ్వాల
కాదు...
అది "శివ తపన"...
ఈ పరాభవ నామ ఉగాది
నీ ఆశయాలకు ఆరంభమై,
నీ కలలకు నిజరూపమై,
నీ పోరాటానికి
విజయదీపమై మారాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

**శివానంద్**
**సి.ఐ.డి, హైదరాబాద్**
**9963135007**

## కూకట్పల్లిలో కోటి రూపాయల దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన కూకట్పల్లి కోటి రూపాయల హవాలా సొమ్ము దోపిడీ కేసును సైబరాబాద్ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ దోపిడీకి బాధితుడి సహోద్యోగే ప్రధాన సూత్రధారి అని తేల్చారు. లక్నోకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురు నిందితులు సహా మొత్తం నలుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.77.78 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.





వివరాల్లోకి వెళితే.. బహదూర్పురాకు చెందిన ఓ సంస్థలో పనిచేస్తున్న మహమ్మద్ అజీముద్దీన్, మహమ్మద్ ఖుస్రూద్దీన్ సోమవారం రాత్రి కూకట్పల్లిలో రూ.1 కోటి నగదు తీసుకుని వస్తున్నారు. ఈ విషయం ముందే తెలిసిన ఖుస్రూద్దీన్ తన మిత్రులకు సమాచారం అందించాడు. పథకం ప్రకారం, కూకట్పల్లి పిల్లర్ నంబర్ 836 వద్ద ముఠా సభ్యులు వీరి బైక్ను అడ్డగించి, కళ్లల్లో కారం చల్లి నగదు సంచితో పరారయ్యారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు ఘటనా స్థలంలో నిందితులు వదిలివెళ్లిన హోండా యాక్టివా స్కూటర్ కీలక ఆధారంగా మారింది. కంగారులో కారం పొడి తమ కళ్లల్లోనే పడటంతో సద్దాం అనే నిందితుడు తన స్కూటర్ను అక్కడే వదిలేసి పారిపోయాడు. ఆ స్కూటర్ రిజిస్ట్రేషన్ ఆధారంగా పోలీసులు నిందితుల జాడను గుర్తించారు. నిందితులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి లక్నో పారిపోతున్నట్లు సమాచారం అందుకున్న ప్రత్యేక బృందాలు.. మహమ్మద్ ఒమర్ షరీఫ్, అబ్దుల్ హమీద్, మహమ్మద్ గౌస్ సద్దామ్లను అరెస్ట్ చేశాయి. అనంతరం, ప్రధాన సూత్రధారి అయిన బాధితుడి సహోద్యోగి ఖుస్రూద్దీన్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.77.78 లక్షల నగదు, 5 మొబైల్ ఫోన్లు, విమాన టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఐదుగురి కోసం గాలిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కులం - మానవతను చంపిన ధర్మం!



పదవి ఎంత ఉన్నా, కులం నీడ ఎంతగా వెంటాడుతుందో ఇది భారతదేశపు విషాద సత్యం...

నువ్వు ఐఏఎస్ అయినా సరే,

ఐపీఎస్ అయినా సరే,

సుప్రీంకోర్టు జడ్జి అయినా సరే,

రాష్ట్రపతి అయినా సరే -

ఈ దేశంలో నీ కులం నిన్ను విడిచిపెట్టదు. అది నీ ప్రతిభను కాదు, నీ జన్మను కొలుస్తుంది. ఇదే మన దేశపు వాస్తవం, ఇదే మనం "ధర్మం" అని పిలుస్తున్న చీకటి వ్యవస్థ.

కులం - మనిషి పుట్టుకతోనే వేసిన ముద్ర

భారతదేశంలో కులం అనే వ్యవస్థ శతాబ్దాలుగా ఒక "అనధికార రాజ్యాంగం" లా పనిచేస్తోంది.

ఒక బిడ్డ జన్మించే క్షణానికే అతని భవిష్యత్తు నిర్ణయమవుతుంది -- ఏ వృత్తి చేయాలి, ఎవరి ఇంట్లో పెళ్లి చేసుకోవాలి, ఎవరితో కూర్చోవాలి అనే తీర్పు సమాజం ముందే ఇచ్చేస్తుంది. వేదకాలం నుంచీ "వర్ణాశ్రమ ధర్మం" పేరుతో మొదలైన ఈ వ్యవస్థ, తరతరాలుగా మానవతను చంపుతూ వచ్చింది. ధర్మశాస్త్రాలు, పౌరాణిక కథలు, సాంప్రదాయాలు - ఇవన్నీ కలిసి కులాన్ని "సహజం"గా చూపించాయి. కానీ నిజానికి అది సహజం కాదు, బలవంతంగా మనసులో నాటిన భయం.

స్వాతంత్ర్యం వచ్చిందిగానీ - మనసులు ఇంకా బానిసలే

1947లో దేశం స్వతంత్రం అయ్యింది. కానీ 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి మాటలు దేశం మొత్తం ఒక హెచ్చరికగా మారాయి. "భారతదేశం రాజకీయంగా స్వతంత్రం అయినా, సామాజికంగా ఇంకా బానిసగా ఉంది."

రాజ్యాంగం అసమానతకు వ్యతిరేకంగా చట్టాలు ఇచ్చింది. కానీ చట్టం మారడం ఒకటి - మనసు మారడం మరోటి.

సమాజం మనసు మాత్రం ఇంకా కులపు గొలుసుల్లో బంధించబడి ఉంది.

విద్య, హోదా ఉన్నా - కులం వెంటాడుతూనే ఉంది

ఒక ఐఏఎస్ అధికారి రాష్ట్రాన్ని నడిపినా, ఒక ఐపీఎస్ నేరాలను అణచినా,

ఒక జడ్జి రాజ్యాంగాన్ని కాపాడినా

అతని ప్రతిభను కాదు, కులాన్ని గమనించే మనసు ఇంకా చీకటిలోనే ఉంది. సుప్రీంకోర్టు జడ్జిగా ఎదిగిన ఒకరు కూడా, తన గ్రామానికి వెళ్లినప్పుడు "మా వాడి కులం ఏది?" అని వినిపించడమే ఈ దేశపు సిగ్గు. ఇది కేవలం వివక్ష కాదు - ఇది మానసిక హింస. ప్రతిభకు బదులు జన్మ ఆధారంగా విలువలు కొలవడం, ప్రజాస్వామ్యానికి అత్యంత పెద్ద ద్రోహం.

కులం మరియు హింస - ఒక దాగిన యుద్ధం

ప్రతీ సంవత్సరం వందలాది కేసులు "కుల హింస" పేరుతో నమోదవుతుంటాయి.

దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలపై దాడులు, హత్యలు, సామాజిక బహిష్కరణలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. భారతదేశం అంతరిక్షంలోకి వెళ్తున్నా, మన గ్రామాలు ఇంకా కులచిహ్నాలతో విభజించబడి ఉన్నాయి. మహారాష్ట్రలోని ఖేర్లాన్జి ఘటన, తమిళనాడులోని ధర్మపురి ఘటన, తెలంగాణలో ఇంటర్‌కాస్ట్ పెళ్లి చేసిన జంటలపై జరిగిన దాడులు

ఇవి మన సమాజం ఇంకా ఎంత వెనుకబడి ఉందో చూపించే ఉదాహరణలు.

"కులం మనిషిని రక్షించదు, న్యాయం రక్షించాలి."

ధర్మం పేరుతో దౌర్జన్యం

"ఇది మన సంప్రదాయం", "ఇది మన ధర్మం" అని చెప్పి,

కులవ్యవస్థను న్యాయంగా చూపించడం అనేది శతాబ్దాలుగా కొనసాగిన మోసం. ధర్మం అంటే మనిషిని కాపాడేది కావాలి. కానీ ఇక్కడ ధర్మం మనిషిని మానసికంగా, శారీరకంగా చంపుతోంది.

అంబేద్కర్ గారు స్పష్టంగా చెప్పారు:

"హిందూ ధర్మం కులవ్యవస్థకు మూలం. కాబట్టి సమానత్వం కావాలంటే మనం ధర్మం కంటే మానవత్వాన్ని ఎంచుకోవాలి."

ధర్మం పేరుతో పుట్టిన ఈ కట్టుకథలు నిజానికి మానవ విలువలకు వ్యతిరేకం.

కులవాదం -- ఆధునిక రూపంలో

ఈ రోజుల్లో కులం కొత్త వేషం వేసుకుంది. ఫేస్‌బుక్, వాట్సప్, సోషల్ మీడియా గ్రూపులలో కూడా "మా కుల సంఘం", "మా వంశం", "మా జాతి" అంటూ వర్గాలుగా విభజనలు కొనసాగుతున్నాయి.

ఉద్యోగాల్లో, రాజకీయ పార్టీల్లో, విద్యాసంస్థల్లో కూడా కులం ఒక అదృశ్య శక్తిగా పనిచేస్తోంది. ఎన్నికల్లో అభ్యర్థులు కులం ఆధారంగా ఎంపిక అవుతారు.

ఇది ప్రజాస్వామ్యాన్ని మలినం చేసే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి.

కొత్త భారతం - కులరహిత ఆలోచనతోనే సాధ్యం

మన దేశం డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టింది. కానీ మన ఆలోచన మాత్రం ఇంకా మధ్యయుగాల నుండి బయటపడలేదు. టెక్నాలజీ కాదు, మన దృక్పథం మారాలి. మనిషి విలువ అతని జన్మతో కాదు, అతని మానవతతో కొలవాలి. అప్పుడే రాజ్యాంగం చెప్పిన సమానత్వం నిజమైన అర్థం పొందుతుంది.

పాఠశాలల్లోనే పిల్లలకు "కులం లేదు - మనం మనుషులం" అనే బోధన ఇవ్వాలి. పబ్లిక్ డిస్కోర్స్‌లో కులపేర్లను వాడటం మానుకోవాలి. సామాజిక న్యాయం అంటే కేవలం రిజర్వేషన్ కాదు - ఆలోచనా మార్పు.

ముగింపు: మానవతే అసలైన ధర్మం

కులం మనిషిని చంపుతుంది మానసికంగా, సామాజికంగా, కొన్నిసార్లు శారీరకంగానూ. కానీ మానవత మాత్రం రక్షిస్తుంది. ఇది కేవలం చట్టపరమైన పోరాటం కాదు - ఇది మనసు యొక్క విప్లవం. మన దేశం నిజంగా గొప్పదిగా మారాలంటే, కులం అనే మలినాన్ని మనసు నుంచి తుడిచేయాలి.

"కులం చంపుతుంది - మానవత రక్షిస్తుంది."

"మనిషి విలువ అతని కులంలో కాదు, అతని హృదయంలో ఉంటుంది."

ఈ దేశానికి నిజమైన "ధర్మం" కులం కాదు

మానవత, సమానత్వం, ప్రేమ.

అవి మన రాజ్యాంగం ఆత్మ.

కులరహిత భారతం కోసం మనం మాట్లాడాలి, రాయాలి, ఆలోచించాలి, మారాలి.

అప్పుడే ఈ దేశం "మహానభావుల కలల భారత్" అవుతుంది.

**హన్మకొండ శ్రీకాంత్. జర్నలిస్ట్,**

సామాజిక విశ్లేషకుడు





## హీరోల ఆలోచనా విధానంపై తాప్సీ విమర్శలు

బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది. "ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది. కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో మంచి కథలను వదులుకోవడం వల్ల చిత్ర పరిశ్రమలో సమానత్వం అనేది ప్రశ్నార్థకంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. ప్రస్తుతం తాప్సీ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.